## పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు..
# కమిటీని నియమించిన కేంద్రం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం కావడంపై కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధానికి గతంలో ముఖ్య శాస్త్రీయ సలహాదారుగా పనిచేసిన కె. విజయరాఘవన్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ కో-ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ ఏడాది జనవరి 12న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే, మూడో దశ సాలిడ్ మోటార్లలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం విఫలమైంది. ఈ ఘటనలో డీఆర్‌డీఓకు చెందిన కీలకమైన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు మొత్తం 16 ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరలేదు. పీఎస్ఎల్వీ రాకెట్ వరుసగా రెండోసారి విఫలం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. గతంలో 2025 మే నెలలో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 కూడా దాదాపు ఇలాంటి కారణాలతోనే విఫలమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా వైఫల్యాలపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు ఇప్పటికే శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌ను సందర్శించి విచారణ ప్రారంభించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో చేపట్టే ప్రయోగాలపై ఇస్రో నిర్ణయం తీసుకోనుంది.

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

ఢిల్లీ: 2014 నాటి పరువు నష్టం కేసులో మహారాష్ట్రలోని భివాండి కోర్టులో లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆర్ఎస్ఎస్‌పై నాడు చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై మహారాష్ట్రలో కేసు నమోదైంది. ఈ కేసుపై కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ గాంధీ ఈరోజు హాజరుకాగా, బెయిల్ లభించింది. 2014 లోక్ సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని అన్నారు. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేశ్ కుంటే కోర్టులో ఫిర్యాదు చేశారు.

## ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్

ఢిల్లీ: ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో యూత్ కాంగ్రెస్ సభ్యులు చేపట్టిన షర్ట్‌లెస్ నిరసనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తగా, ఆ సంస్థ ఇప్పుడు తమ చర్యను వినూత్నంగా సమర్థించుకుంది. మహాత్మా గాంధీ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ తమ నిరసన సరైనదేనని చెప్పే ప్రయత్నం చేసింది. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియా-ఏఐ సమ్మిట్‌లో పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిరసనకు దిగారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. సదస్సు జరుగుతున్న ప్రాంగణంలోనే తమ చొక్కాలు విప్పి, '(ప్రధాని రాజీపడ్డారు)' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇండియా ఏఐ సమ్మిట్ వెస్ట్ బోర్డ్ ముందు నిలబడి ఫోటోలతో కొంత గందరగోళం ఏర్పడింది. అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని బీజేపీ, ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, యూత్ కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. 'షర్ట్‌లెస్ కాంగ్రెస్' అనే ట్యాగ్‌తో ఉన్న గాంధీజీ చిత్రపటాన్ని షేర్ చేస్తూ, "మేము గాంధీజీ వారసులం, షర్ట్‌లెస్ అయినా ఫర్వాలేదు" అని హిందీలో రాసుకొచ్చింది. నిరసనకారులను భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకుని సదస్సు ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ప్రపంచస్థాయి సదస్సులో ప్రచారం కోసమే కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని అధికార పక్షం ఆరోపిస్తుండగా, ప్రజాస్వామ్యంలో ఇది నిరసన తెలిపే హక్కులో భాగమేనని విపక్ష నేతలు వాదిస్తున్నారు.

## అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం
# నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు

హైదరాబాద్: రైతుబడి అగ్రి షో వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. సాగు పనిముట్లకు రాయితీపై రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చిస్తామని హరీశ్ రావు వెల్లడించారు. అగ్రి వంటి కార్యక్రమాలు రైతులకు అన్ని రకాలుగా దోహదపడుతాయని అన్నారు. ఈ అగ్రి షో కార్యక్రమంలో రైతుబడికి చెందిన రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావుపై ప్రశంసలు కురిపించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో స్వయంగా తనకు ఫోన్ చేసి సాగర్‌లో స్థానిక పరిపాలన లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని మీద వార్తలు రాస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటానని తనకు చెప్పారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద పాలన ఉండేదని అన్నారు. ఆ సమయంలో తాను రెండు మూడు వార్తలు రాశానని, మిగతా మీడియా కూడా స్పందించి వార్తలు రాసిందని అన్నారు. వాటి ఆధారంగా హరీశ్ రావు నాగార్జున సాగర్‌ను మున్సిపాలిటీగా చేసి స్థానిక పాలన జరిగేలా చేశారని గుర్తు చేసుకున్నారు.


## ఈ నెల 26 నుంచి జనసేన
# ఉద్యమి సభ్యత్వాలు..

అమరావతి: జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
# దిగ్భ్రాంతి కలిగించింది

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి
# తిరగడం దారుణం



ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి నిరసన తెలపడం తనను తీవ్రంగా ఆవేదనకు గురిచేసిందని అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని 60కి పైగా దేశాలు తమ ఆవిష్కరణలతో పాల్గొన్న అంతర్జాతీయ సదస్సులో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఈ పనులు దేశ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని స్వాగతించాల్సింది పోయి, ఇలాంటి నిరసనలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాను ఇటీవల ఢిల్లీ ఏఐ సదస్సుకు హాజరయ్యానని, వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినూత్న మార్పులు తీసుకురాబోతోందని వివరించారు. టెక్నాలజీని ప్రజల మేలు కోసం వినియోగించడం తనకు అలవాటని స్పష్టం చేశారు. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని తీసుకొచ్చి సాగును సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు.

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

దేశంలోనే ఏపీ అగ్రగామి

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. "స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. "దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు" అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

### స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ట చర్యలు

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. "గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం" అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి" అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

మొదటి పేజి తరువాయి

ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కృత్రిమ మేధ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని అన్నారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని అన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానవ మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని చెప్పారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం కోరారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని, అయితే సరైన రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని సీఎం ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలని సూచించారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..
# కేవలం మెరిట్ లిస్టే

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. " మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

## పరీక్షలు ఉన్నాయని
# ఆందోళన వద్దు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

## ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

అమరావతి: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ-షర్టులపై 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు' వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి. సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...
# న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

మొదటి పేజి తరువాయి

మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.

## నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి
# పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026 వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికలని అన్నారు. ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా... అభిప్రాయ భేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలని కేటీఆర్ అన్నారు. గ్లోబల్ ఈవెంట్‌లలో ఇలాంటి నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని విమర్శించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.

## 'ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో:

ఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు. భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్': బండి సంజయ్

కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఐసీసీ అంటే 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' కాదని, 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్' అని ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారు. ఢిల్లీ నుంచి తెలంగాణ వరకు కాంగ్రెస్ నేతలకు ప్రజలకు సేవ చేయడంపై కాకుండా, నటించడంపైనే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన 420 హామీలను అమలు చేసినట్లు, తీవ్రమైన భావోద్వేగంతో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు నటిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న డీసీసీ శిక్షణా తరగతులు పాలనపై సమీక్షల్లా కాకుండా, నటన నేర్పే వర్క్‌షాప్‌ల వలే ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. నిజంగా ప్రజలకు సేవ చేసి ఉంటే ఈ రిహార్సల్స్ అవసరం ఉండేది కాదని, మార్పును ప్రజలే నేరుగా గమనించేవారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్క్రిప్ట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుందని, అందులో గాంధీ కుటుంబమే హీరో అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఒకే కుటుంబం యాజమాన్యంలో నడిచే షెల్ కంపెనీగా మారిపోయిందని ఆయన ఆరోపించారు.

## నా కుమారుడి వ్యాఖ్యలను వక్రీకరించారు: జేసీ ప్రభాకర్ రెడ్డి

తన కుమారుడు అస్మిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొంతమంది జర్నలిస్టులు వక్రీకరిస్తున్నారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని అస్మిత్ రెడ్డి అన్న మాటలను కొందరు జర్నలిస్టులు వక్రీకరించారని మండిపడ్డారు. జగన్ హయాంలో తెచ్చిన అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పారు. తాడిపత్రిలో జరుగుతున్న అభివృద్ధి గురించి జగన్‌కు తెలియదని... ఆయనకు చెప్పాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నేర్పించిన విజన్‌తో తాము బతుకుతున్నామని... ఆయన రాత్రి పగలు లేకుండా రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని కితాబునిచ్చారు. మంత్రి నారా లోకేశ్ సహా కూటమి నేతలు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను నిర్లక్ష్యంగా వదిలేశారని విమర్శించారు.ఏప్రిల్ నాటికి తాడిపత్రికి సోలార్ విద్యుత్ వస్తుందని చెప్పారు. కడప, కర్నూల్‌లో లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాడిపత్రిలో ఉందని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే తాము తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**రామచంద్రపురం, ఫిబ్రవరి 23( శ్రీచక్ర):**రామచంద్రపురం పట్టణం ఎనిమిదో వార్డ్ గంగుమళ్ల వారి వీధిలో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ డీఈ శ్రీకాంత్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో ఇప్పటికే పలు వార్డుల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని వివరించారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల కల్పనలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు , కవల నానాజీ, కూటమి పార్టీ నాయకులు, వార్డు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం..

**జీలుగుమిల్లి ఫిబ్రవరి 22 (శ్రీ చక్ర ):**మండలం వ్యాప్తంగా ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి.జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా మొదటి సంవత్సరం పరీక్షల కు బర్రింకలపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల,o2, డి ఎన్ అర్ ఒకేషనల్ కళాశాల నుంచి మొత్తం 152 మంది విద్యార్థులకు గాను 113 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ఇన్చార్జి మూర్తి తెలిపారు.39 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రం లో ఎటువంటి మాస్ కాపీయింగ్ లేకుండ పటిష్ఠ భద్రత ను ఏర్పాటు చేసినట్లు మూర్తి తెలిపారు..

## ఘనంగా మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



**జీలుగుమిల్లి ఫిబ్రవరి 22 (శ్రీ చక్ర ):**పోలవరం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం సోమవారం కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ నందు ఘనంగా జరిగింది. ఏఎంసి ఛైర్మన్గా పొట్ట.రామారావు తో పాటు పలువురు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ కమిటీలో ఉన్న రైతులకు అవసరమైన వ్యవసాయనికి సంబంధించిన అభివృద్ధి పనులు చేయించాలని అన్నారు .ప్రతి రైతు కి మద్దతు ధర పొందే విధంగా వారికి కృషి చేద్దామని అన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా రైతుకు అండగా నిలబడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పిజి బుజ్జి బాబు, ఏ ఎం సి సూపర్వైజర్ మోహన్, పలువురు ఏఎంసి డైరెక్టర్ లు పాల్గొన్నారు..

## ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత



**కర్నూలు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** కర్నూలు జిల్లావ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాల పనితీరును పర్యవేక్షిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా , పరీక్షలు నిర్వహించే ప్రాంగణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

## కేసీ కెనాల్ కు సాగునీరు విడుదల చేయంచిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**నందికొట్కూరు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల, జూపాడు బంగ్లా మండలాల కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల విన్నపం మేరకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి జిల్లా కలెక్టర్ ద్వారా సోమవారం సాగునీరు విడుదల చేయించారు. ముచ్చుమర్రిలో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా శుక్రవారం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ రెండు తడులు నీరు పెడితే పంట చేతికి వస్తుందని, నీరు పెట్టకపోతే పంట రాక ఎండిపోయి తీవ్రంగా నష్టపోతామని విన్నపం చేశారు. వెంటనే రైతుల సమస్య ను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ కేసీ కెనాల్ అధికారుల ద్వారా రైతుల పంటల వివరాలు సేకరించి రైతుల సమస్య అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి ఒక పంపు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా ఒక పంపు నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల చేశారు. నీళ్లు లేక కేసీ కెనాల్ ఆయకట్టు ఎండిపోతుందన్న విషయం తెలుసుకొని సకాలంలో స్పందించి నీటిని విడుదల చేయించిన నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరికి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి లకు పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉదారతను చాటుకున్న జక్కయ్య

### చర్చి నిర్మాణానికి రూ. 20వేల విరాళం



**మంత్రాలయం ఫిబ్రవరి 23,(శ్రీచక్ర) :** మంత్రాలయం మండలపరిది లోని బూదురు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బుజ్జీగి జక్కయ్య మరోసారి తన ఉదరతను చాటుకున్నారు. అనాధలకు ఆపదలో ఉన్న వారికి దేవాలయం నిర్మాణ లకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి నిరూపించాడు సోమవారం తన స్వగృహంలో చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు గోనెగండ్ల మండలం పుట్ట పాశం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఏబీఎం చర్చి నిర్మాణానికి రూ. 20వేల ఆర్థిక సహాయం సంఘ పెద్దలు రత్నమయ్య సుదర్శనం హనుమన్న, హనుమంతు, చిన్న సోమన్న, మార్కు లకు అందజేశారు. పుట్టపాశం గ్రామానికి చెందిన సంఘ పెద్దలు జక్కయ్యను శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# సమస్యలు పరిష్కరించాలి

# రిలే నిరాహార దీక్షలు చేపట్టిన అంగన్వాడీలు





**రామచంద్రపురం, ఫిబ్రవరి 23(శ్రీచక్ర):**తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దానిలో భాగంగా డాక్టర్ ఈమేరకు సోమవారం చేపట్టిన దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం అంగన్వాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వీరలక్ష్మి ప్రారంభించారు. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలకు,చిన్నపిల్లలకు అంగనవాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. ఒక ప్రక్కన ఎమ్మెల్యేలకు జీతాలు,అలవెన్స్ పెంచుకుంటూ పోతున్న ఈ ప్రభుత్వం చిరు ఉద్యోగులైన అంగన్వాడీలకు పెంచకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్ కాపీ ఇచ్చారని గుర్తుచేశారు కానీ ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జీతాలు పెంచకపోవడం అన్యాయమని ఇప్పటికైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు. 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారని కానీ నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయడానికి గైడెన్స్ రూపొందించలేదని పేర్కొన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మిని వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలన్నారు. గ్రాడ్యుటీ అమలుకు గైడెన్స్ రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ వ్యత్యాసం లేకుండా అందరికీ అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచాలి. మెనూ ఛార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలన్నారు. ఫ్రీ స్కూలు బలోపేతం చేయాలి , ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి అన్నారు. ఫ్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలన్నారు. ఈ దీక్షలో నాయకులు శ్రీదేవి , సూర్యకుమారి, వెంకట రత్నం, దుర్గ,జఫ్రా, లక్ష్మీరత్నం, గుంటిదేవి, కనకదుర్గ అంగన్వాడీలు పాల్గొన్నారు.

## అసమానతలకు తావులేకుండా క్రమశిక్షణతో మెలగాలి.

**మార్చి 7 న మండలస్థాయి ప్రశిక్షణ.**

**కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది.**

**కాజులూరులో బిజెపి ప్రశిక్షణ కార్యశాల.**



**కాజులూరు, ఫిబ్రవరి 23( శ్రీచక్ర):**భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అసమానతలకు తావులేకుండా ఒక కుటుంబంలా ఐక్యమత్యంతో మెలగాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు.ఈమేరకు సోమవారం కాజులూరు మండలం బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ,జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు మండల స్థాయి ప్రశిక్షణ కార్యాలశాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరైయ్యారు ఈసంధర్భంగా వీరబాబు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఐకమత్యంగా క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.భారత దేశ చరిత్ర, పార్టీ చరిత్ర, పార్టీ కోసం త్యాగం చేసిన ఎంతోమంది కార్యకర్తల చరిత్ర, తెలియజేస్తూ 24 గంటల పాటు మండల స్థాయి ప్రశిక్షణ మార్చి 7 వ తేదిన ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమానికి ముందు రోజు 6వతారీకు సాయంత్రం సభాస్థలికి విచ్చేసి అందరూ ఒకే హాల్లో భోజనం చేసి, ఒకే హాల్లో నిద్ర చేసి, మరుసటి రోజు యోగ,స్వచ్ఛత,, కార్యక్రమాలు వందేమాతరం, వక్తల ద్వారా చరిత్ర తెలియజేసే అంశాలు ఉంటాయని పేర్కొన్నారు .అనంతరం జనగణమన కార్యక్రమాలతో ముగుస్తుందని అన్నారు, ఇది బిజెపి కార్యకర్తలకు ఎంతో వైవిధ్యాన్ని, ప్రజలతో అనుబంధాలని, కార్యకర్తలతో మమేకమై ఉండడం వలన పార్టీపై నమ్మకాన్ని పెంచుతుందని ఒకరికొకరు పరస్పర సహకారం అందించుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికి అన్ని విధాలా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 200 మంది మండల స్థాయిలో కార్యకర్తలు పాల్గొననున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు చందాల దుర్గాప్రసాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కే సూర్యనారాయణ రెడ్డి పల్లిపాలెం సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్ద ఆసుపత్రిలో స్టాఫ్ నర్సు ఉద్యోగం ఇప్పిస్తానని మోసం



**లిఎమ్మిగనూరు బంగారు షాపులో కుదవపెట్టిన వెండి ఇవ్వడం లేదు**

**లికర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు బాధితుల ఫిర్యాదు**

**కర్నూలు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి. కర్నూలు , వి ఆర్ కాలనీ కి చెందిన మద్దూరి రవితేజ గిఫ్ట్ షాపు నడుపుతూ తన పిల్లలకు బాగా లేదని హాస్పిటల్ లో అత్యవసర ఖర్చులు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ, ఫైనాన్స్ పేరుతో మహిళల నుండి లక్షలలో డబ్బులు తీసుకొని నమ్మించి , శ్రీరామ్ ఫైనాన్స్ లో ష్యూరిటి తీసుకొని మోసగించాడని, బాధితులకు లీగల్ నోటీసులు వచ్చాయని, పరారీలో ఉన్నాడని కర్నూలు వెంకటరమణ కాలనీ కి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పేరుమాళ్ళ శ్రీనివాసులు రూ. 2 లక్షల 80 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , విష్ణు టౌన్ షిప్ కు చెందిన శాంతకుమారి ఫిర్యాదు చేశారు. ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ లో బిల్ కలెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి భాను ప్రతాప్ రెడ్డి రూ. 3 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని నన్నూరు రాగమయూరి కి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు.ఎమ్మిగనూరు బంగారు షాపులో కుదువ పెట్టిన వెండిని ఇవ్వడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని పత్తికొండ పట్టణంకు చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు. రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి దీప్తి కిరణ్ రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన హైమావతి ఫిర్యాదు చేశారు. కోడుమూరులో మా ఇంటి ముందు ఉన్న రస్తాను ఆక్రమించి రాక పోకలకు అడ్డంగా నిర్మాణాలు చేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు రాజ వీధి కి చెందిన లావణ్య ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు రామక్రిష్ణ , విజయలక్ష్మి, మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు





**కర్నూలు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** రేనాటి వీరుడు, ఇండియన్ వారియర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూల్ నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి ఓర్వకల్ విమానాశ్రయం సమీపంలో ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వరకు వందలాది కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారం మినీత్ రెడ్డి, సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి. మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి , కార్పొరేటర్లు గాజుల శ్వేతా రెడ్డి, దండు లక్ష్మి కాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అధికారికంగా పెట్టేలా ప్రభుత్వం నుంచి జీవో విడుదల చేయించే బాధ్యతను తాను తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి. మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల అధికారిక జీవో విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బైరెడ్డి శబరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకొని అధికారికంగా జీవో విడుదల చేయించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నాయకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను గుర్తుచేసుకుంటూ, ఆయన పేరు కర్నూలు విమానాశ్రయానికి పెట్టడం ద్వారా చరిత్రలో ఆయనకు తగిన గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరుల్లో ఒకరని, ఆయన త్యాగస్ఫూర్తి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సంజీవరెడ్డి, నర్వ రమకాంతరెడ్డి , ఎన్జీవో వెంగళ్రెడ్డి, బురుజు రామకృష్ణారెడ్డి, పాటిల్ తిరుమలేశ్వర్ రెడ్డి , గంటా మురళీధర్ రెడ్డి, సిద్ధం రాజారెడ్డి, దారా హరినాథ్ రెడ్డి, ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, దేవళం కాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పులకుర్తి రంగారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గుంజేపల్లి రాజేశ్వర్ రెడ్డి, చల్లా శేషిరెడ్డి, కల్లా నరసింహారెడ్డి, వినీష్ రెడ్డి, పులిచెర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎన్జీవో ప్రభాకర్ రెడ్డి, సదాశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మంత్రాలయం , ఫిబ్రవరి 23,(శ్రీచక్ర) :** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం గురజాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామిని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి సోమవారం దర్శించుకున్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , సతీమణి , కాచాపురం సర్పంచ్ వై. జయమ్మ తోకలిసి రామలింగశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరితో పాటు పీఏ వెంకట్రామి రెడ్డి తదితరులు ఉన్నారు.ద

## ప్రతి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** ప్రతి అధికారి ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 22 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.


## జిఐయస్ వివరాలతో అనధికార నిర్మాణాలపై తనిఖీలు

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు, ఫిబ్రవరి 23 (శ్రీచక్ర):** నగరంలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) ద్వారా క్రమబద్ధీకరించుకోని అనధికార నిర్మాణాలను భౌగోళిక సమాచార వ్యవస్థ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ – జిఐయస్) వివరాల ఆధారంగా అకస్మిక తనిఖీలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులతో ఎల్‌ఆర్‌ఎస్, బిపిఎస్ పథకాల అమలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఐయస్ వివరాల ఆధారంగా ప్రతి సచివాలయ పరిధిలో అనధికార నిర్మాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలో కనీసం 20 అక్రమ భవనాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం నోటిసులు జారీ చేయాలని సూచించారు. అదేవిధంగా తాను కూడా అకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకున్న ప్లాట్లలో తాగునీరు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు.


## శ్రీ రాఘవేంద్రుడికి.. టీటీడీ పట్టువస్త్రాల సమర్పణ





**మంత్రాలయం, ఫిబ్రవరి 23,(శ్రీచక్ర) :** పవిత్ర తుంగా తీరంలో వెలసిన ఆధ్యాత్మిక గురువు శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభోవత్సవాల సందర్భంగా సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా టీటీడీ ఆలయ బొక్కసం సూపరింటెండెంట్ గురురాజాచార్ ఆలయ అర్చకులు మంత్రాలయం చేరుకున్నారు. వారికి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపీ నరసింహా మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాస రాజాచార్, కుర్ది జయతీర్థాచార్ పండితులు శ్రీమఠం ముఖ ద్వారం దగ్గర నుంచి మేళతాళాలతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి శ్రీవారి పట్టు వస్త్రాలను స్వర్ణ పల్లకిలో ఊరేగిస్తూ శ్రీమఠం చేరుకోగా పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు గౌరవ మర్యాదలతో ఆహ్వానించి పట్టువస్త్రాలను స్వీకరించారు. అనంతరం పట్టువస్త్రాలను శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి శ్రీ షానంద ఆధ్వర్యంలో టీటీడీ ఆలయ బొక్కసం సూపరింటెండెంట్ గురురాజాచార్, ఆలయ అర్చకులను పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు శేషవస్త్రం, ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు.

## నేడు శ్రీ రాఘవేంద్రుడి జన్మదినం



**మంత్రాలయం, ఫిబ్రవరి 23,(శ్రీచక్ర) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో నేడు (మంగళవారం) శ్రీ రాఘవేంద్ర స్వామి 431 వ జన్మదిన వేడుకలు పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. జన్మదిన వేడుకలు పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి విశేష క్షీరాభి షేకం, ఫల పపుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామి బృందావనానికి అలంకారించి, విశేష పుష్ప అలంకరణలో భక్తులందరికీ దర్శన భాగ్యం కలిపిచనున్నారు. సాయంత్రం శ్రీ మఠం యోగీంద్ర కళామంటపం నందు సంస్కృతి కార్యక్రమాలు, ప్రముఖులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా దేశ నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

## సీఐ విక్రమసింహాను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట న్యాయవాదులు ధర్నా



**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 23(శ్రీ చక్ర ):** న్యాయవాది పవన్ కుమార్ పై కర్నూలు 4వ పట్టణ సిఐ విచక్షణ రాహితంగా తన స్టేషన్ రూమ్ లో దాడి చెయడం వల్ల విక్రమ్సింహాను సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు న్యాయవాది యం.పవన్ కుమార్ పై దాడి చేసిన నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయి తెలిపారు. న్యాయవాదులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న పోలీసు దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భారీగా పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామికి.. మంత్రాలయంలో ఆత్మీయ వీడ్కోలు





**మంత్రాలయం,ఫిబ్రవరి 23, (శ్రీచక్ర) :** కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామికి సోమవారం మంత్రాలయంలో నాయకులు, మఠం పెద్దలు, అధికారులు ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువై ఉన్న శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనాన్ని కేంద్ర భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల శాఖా మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి వారి గురు వైభవోత్సవాల సందర్భంగా ఆదివారం మంత్రాలయానికి విచ్చేసిన ఆయన, ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. కేంద్ర మంత్రి ఆదివారం రాత్రి మంత్రాలయంలో బస చేసి, సోమవారం గురు వైభవోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనగా మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్చితలు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. శ్రీమఠంలో జరిగిన కార్యక్రమాలు భక్తి భావనతో, శ్రద్ధాసక్తులతో కొనసాగాయి. కేంద్ర మంత్రి మంత్రాలయ పుణ్యక్షేత్ర మహిమను కొనియాడుతూ, దేశ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అనంతరం హెలిప్యాడ్‌కు చేరుకున్న కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామికి అధికారులు, ప్రజాప్రతినిధులు, మఠం పెద్దలు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జ్) అజయ్ కుమార్, తాసిల్దార్ రమాదేవి, మఠం అధికారులు , నాయకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలు



**మార్కాపురం ఫిబ్రవరి 23 ( శ్రీ చక్ర):** మార్కాపురం భారతీయ జనతా పార్టీ .నియోజకవర్గకార్యాలయంలో సంత్ బాబా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాజా శ్రీకాంత్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సేవ, శుభ్రత, సమానత్వం, పేదల పట్ల దయ ఇవే ఆయన జీవిత సందేశాలు మరియు గ్రామ స్వచ్ఛత, సామాజిక సేవ, మానవత విలువల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, అందవిశ్వాసాలపై అవగాహన కల్పించిన ప్రజోద్యమ నాయకుడు. అస్పృశ్యత నిర్మూలించడానికి జీవితాంతం పోరాడిన మహాత్ముడు ప్రజల మధ్య తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించిన సేవకుడు స్వచ్ఛభారత్ భావజాలానికి ప్రేరణ ఇచ్చిన మహనీయుడే సంత్ గాడ్గే బాబా గారు దేశంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు గౌరవించుకునే వ్యక్తి అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిగారు, పివి కృష్ణారావు షేక్ షబానా, అల్లాకుల సుబ్బారావు, దేవిశెట్టి చంద్రశేఖర్, జి సతీష్, డాక్టర్ రాంప్రసాద్ మరియు నెల్సన్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఙ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ డైరీ ఆవిష్కరణ

డైరీ ని ఆవిష్కరించిన. రెండు రాష్ట్రాల అధ్యక్షుడు దేవా లూటీ శంకర్



**మార్కాపురం ఫిబ్రవరి 23 ( శ్రీ చక్ర):** మార్కాపురం పొదిలి పట్టణం లో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఎఱ ఆంధ్రప్రదేశ్ ఙ తెలంగాణ రాష్ట్రాల ఉద్యోగ, ఉపాధ్యాయ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా చేశారు .ఈ కార్యక్రమశీ లో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఙ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ గారి అధ్యక్షతన.ఘనంగానిర్వహించారు, ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రాయల కాశిబాబు, రాయల సుబ్బారావు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిరుపతయ్య, శ్రీను, కాకర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి.వేడుకలు

### ఆ.మహనీయుని.ఆశయాలు.స్ఫూర్తిదాయకం.

బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి.



**మార్కాపురం ఫిబ్రవరి 23.( శ్రీ చక్ర):** మార్కాపురం సామాజిక సంస్కర్త సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఒబీసీ మోర్చా నాయకులు శ్రీకాంత్ పర్యవేక్షణలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా స్వచ్ఛతా ఉద్యమపితామహుడని కొనియాడారు. సమాజంలో స్వచ్ఛత, సమానత్వం మరియు సేవా భావం పెంపొందించడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అనే గొప్ప సందేశాన్ని గాడ్గే బాబా గారు తమ జీవితాంతం ఆచరించి చూపారని గుర్తు చేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.బాబా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడునెలల నుండి జీతాల

అందడంలేదని తీవ్రఆవేదన,



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 23 (శ్రీ చక్ర):–** ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో గత కొన్ని నెలల నుండి కొత్తగా చేరిన 12 మంది పారిశుద్ధ్య కార్మికులైన గత మూడు నెలల నుండి మునిసిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్నప్పటికీ గాను ఇప్పటివరకు మాకు ఒక్క నెల జీతం కూడా రాలేదంటూ పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులైన కొత్తగా చేరిన 12 మంది కార్మికులను ఆప్కాస్ లో కి పేర్లను ఆన్లైన్ చేయకపోవడం దారుణం అన్నారు.కాబట్టి తక్షణమే ఈ కార్మికుల పేర్లను ఆప్కాస్ లో ఆన్లైన్ చేసి 3 నెలల నుండి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని 12 మంది పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కి కలిసి వినతి పత్రం అందజేశారు.

## దిశ వన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణమును పరిశీలించిన న్యాయమూర్తి



**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 23 (శ్రీ చక్ర):** నగరంలోని కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దిశ వన్ స్టాప్ కేంద్రం, మహిళా ప్రాంగణంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఖచ్చితంగా సిబ్బంది ఆఫీసు సమయపాలన పాటించాలని అన్నారు. రిజిస్టర్ ను పరిశీలించగా రిజిస్టర్లు సక్రమంగా లేవని గుర్తించారు. రిజిస్టర్లలో సంబంధిత అధికారుల సంతకాలు లేవని వాటి గురించి అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని అలాగే సంబంధిత అధికారుల సంతకాలు కచ్చితంగా తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. భోజన వసతి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య వస్తే ఫ్రీ లీగల్ ఎయిడ్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొనారు.

## విద్యార్థుల నోటి దగ్గర కూడును లాక్కుంటే సహించే ప్రసక్తే లేదు

విద్యార్థి సంఘాల అయినా ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్,



**కౌతాళం, ఫిబ్రవరి, 23( శ్రీ చక్ర):–** కౌతాళం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవినీతి అక్రమాలు పై విచారణ చేపట్టాలని కర్నూలు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనకబడిన కౌతాళం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని,పౌష్టిక ఆహారాన్ని ప్రధానోపాధ్యాయుడు పక్కదారి పట్టించి బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నాడని 16వ తేదీ సెలవు రోజు మధ్యాహ్నం సమయంలో పబ్లిక్ గా వాహనాలు ఏర్పాటు చేసుకొని పాఠశాలలో నిలువ ఉన్న బియ్యాన్ని అక్రమంగా తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక తరగతులు కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మధ్యన భోజనం పెట్టడం లేదని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో బియ్యమే కాకుండా ఎన్నో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 17వ తేదీ న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఆందోళన చేయడంతో వెంటనే అధికారులు హడావుడి చేసి పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడు పైన విచారణ జరిపి అక్రమాలు జరిగాయని వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రధానోపాధ్యాయుడు పై చర్యలు తీసుకుంటామని తెలియజేసి తీరా ఉపాధ్యాయుడుకు అనుకూలంగా విచారణ నివేదికలను తయారుచేసి మండల అధికారులు చేతులు దులుపుకున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన ㊈9:58 గ్రాపీ, 2/23/2026ㅁ ౦91 90001 93774: వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యార్థుల కడుపు కొడుతూ,విద్యార్థుల నోటి దగ్గర కూడును దోచుకుని సొమ్ము చేసుకుంటున్నా ప్రధానోపాధ్యాయుడిపైన,అనుకూలంగా వత్తాసు పలుకుతున్న మండల విద్యాశాఖ అధికారి పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే అవినీతి అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర అధ్యక్షుడు అభి తదితరులు పాల్గొన్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని పిలిచి ప్రధానోపాధ్యాయుడిపై సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డిప్యూటీ డిఇఓ తో విచారణ చేసి ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏఐఎస్ఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు.

## ఏపీ.మోడల్.స్కూల్లో6వతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి. వేణుగోపాల్




**మార్కాపురం ఫిబ్రవరి 23 ( శ్రీ చక్ర):** మార్కాపురం మండలం పరిధిలోని మిట్టమీదిపల్లి గ్రామంలో గల ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో 2026 –2027 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 23వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ ప్రిన్సిపల్ బి. వేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరవ తరగతిలో మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయని 2025 –26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత కలిగిన ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ గుర్తింపు పొందినపాఠశాలలోనివిద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు ఫీజు కింద ఓసి, బీసీ విద్యార్థులు 200/– ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 125 /– రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తులను ఒుఒు.ఎంవ.ఖజూ.స్త్రశీఱ.ఱఅ లేదా ఒుఒు.ఖజూఎం.ఖజూఒటంం.ఱఅ అని వెబ్సైట్ల ద్వారా ఆన్లైన్లో చేసుకోవలెను. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని తెలియజేశారు. అర్హులైన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో ప్రిన్సిపల్ బి వేణుగోపాల్ గారు తెలియజేసి ఉన్నారు. ఇతర వివరములకు 7416438378, 9052460890, 8985056837 మొబైల్ నెంబర్స్ సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

# యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య కు జన్మదిన శుభాకాంక్షలు.

వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



**మార్కాపురంఫిబ్రవరి23 ( శ్రీ చక్ర):మార్కాపురం...**జగనన్న సైనికుడు,నిత్యకృషీవలుడు,సౌమ్యుడు, ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిలా!ఆదుకునే గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య ను వైసిపి మైనార్టీరాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సోమవారంనాడుమర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వారసత్వాన్ని,రాజకీయ చతురత,చాణిక్యతను అందిపుచ్చుకున్న అన్నా కృష్ణ చైతన్య తండ్రి లాగే నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు..అన్నా కృష్ణ చైతన్య ని...

# పంచాయతీ లో వివాదాలుకు తావు లేకుండా రాజకీయాలు చేయాలి.

మాట్లాడుతున్న చాపల. శ్రీనివాసులు.., కోట




**: ఫిబ్రవరి 23 (శ్రీ చక్ర):**కేశవరం పంచాయతీ ప్రజల్లో ఎలాంటి వివాదాలుకు తావు లేకుండా క్రమశిక్షణ తో కూడిన రాజకీయాలు చేయాలనీ చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా కేశవరం పంచాయతీ రాఘవపురం గ్రామంలోని చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు నివాసంలో విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పలువురు నాయకులు ప్రజలను తప్పుదోవపట్టిస్తూ లేనిపోని అలజడి ని సృష్టిస్తున్నరని తెలియజేశారు.త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో లేనిపోని రాజకీయాలకు పురి కొల్పుతున్నారని ఆయా నాయకులును దృష్టిలో పెట్టుకుని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కేశవరం పంచాయతీ ప్రజలు కూడా కళ్ళబొల్లిమాటలు నమ్మద్దని,నమ్మి మోసపోవద్దని తెలిపారు.అంతేకాకుండా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని తెలిపారు.గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కేశవరం పంచాయతీ లో ఆ నాయకులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు అందేలా చూస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం లో క్రమశిక్షణ కలిగిన రాజకీయాలు చేస్తామే తప్ప విలువులు లేని రాజకీయాలు చేయమని అన్నారు.కేశవరం పంచాయతీ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యల్లో భాగస్వామలౌవుతామని తెలిపారు.

# ప్రశాంతంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

**సత్యవేడు,పిబ్రవరి 23(శ్రీచక్ర) :**ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ప్రశాంతంగా ప్రారంభమైంది. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ తెలుగు,సంస్కృతం,హిందీ,తమిళ్ మొదలగు పాఠ్యాంశాలకు సంబంధించిన పేపర్ వన్ పరీక్షలు జరిగింది.ఈ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. ఈ పరీక్షకు 312 మంది విద్యార్థులకు గాను 307 మంది హాజరవ్వగా అందులో 285 రెగ్యులర్ 22 ఒకేషనల్ విద్యార్థులు పరీక్షల వ్రాశారు.5 గురు విద్యార్థులు హాజరు కాలేదు. పాఠ్యాంశపరంగా తెలుగు -282 మంది సంస్కృతం-1తమిళ్ -2, ఒకేషనల్ విద్యార్థులు 22 మంది పరీక్ష రాశారు. ఎలాంటి ఆలస్య అనుమతులు,మాస్ కాపింగ్ కు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడినట్లు పరీక్ష చీఫ్ సూపర్డెంట్ ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు వసతి ,అత్యవసర చికిత్స కోసం ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ పరీక్షలను డిపార్ట్మెంట్ ఆఫీసర్గా మధుసూదన్ పర్యవేక్షించారు.


# ఇంట్లో ఇలా ఉంటే భార్యాభర్తల మధ్య గొడవలు అవుతాయట.. ఎందుకో తెలుసా..?



వంటగది అనేది కేవలం భోజన తయారీ స్థలం మాత్రమే కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, శాంతి, బంధాలకు కేంద్రబిందువుగా పని చేస్తుంది. వాస్తు నియమాల ప్రకారం వంటగదిని ఉంచితే ఇంట్లో శుభ శక్తులు ప్రవహిస్తాయి. లేకపోతే నెగటివ్ ఎనర్జీ ఏర్పడి సంబంధాల్లో కలహాలు రావచ్చు. ఇంటి శక్తి సరైన మార్గంలో ప్రవహించాలంటే వాస్తు నియమాలు చాలా అవసరం. వంటగది అనేది కేవలం ఆహారం తయారు చేసే చోటు కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, సంబంధాల బలానికి కేంద్రంగా నిలుస్తుంది. వంట చేసే స్థలం, దిశ, ఉపయోగించే వస్తువుల శుభ్రత ఇవన్నీ జీవితంలో శాంతిని కలిగించడంలో సహాయపడతాయి. వాస్తు ప్రకారం వంట చేసే పాన్ సరైన స్థితిలో లేకపోతే లేదా తప్పుడు దిశలో ఉంచితే అది భార్యాభర్తల మధ్య కలహాలకు దారితీస్తుంది. మసి పట్టిన పాన్, విరిగిన పాత్రలు, కాలిపోయిన గిన్నెలు వంటగదిలో ఉండకూడదు. ఇవి ఆరోగ్యంపైనే కాకుండా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. వంటగదిలో వాడని పాత పాన్ లేదా విరిగిన పాత్రలు ఉండటం మంచిది కాదు. ఈ పాత్రలు ప్రతికూల శక్తిని ఆకర్షిస్తాయి. దాంతో కుటుంబంలో అపార్థాలు, నమ్మక లోపాలు ఏర్పడతాయి. అటువంటి వస్తువులు వంటగదిలో ఉంటే వెంటనే తీసివేయాలి. తాజా, శుభ్రంగా ఉండే పాత్రలే వాడాలి. వంట చేసే స్థలం శుభ్రంగా ఉండకపోతే కుటుంబ సంబంధాల్లో కలతలు వస్తాయి. నూనె, మసి పట్టిన పాత్రలు ప్రతికూల భావాలను కలిగిస్తాయి. వంటగది చక్కగా, శుభ్రంగా ఉంటే అక్కడ నుంచి సానుకూల శక్తి వెలువడుతుంది. ఇది ఇంట్లో ఆనందకరమైన వాతావరణాన్ని తీసుకువస్తుంది. ఆహారం తయారు చేసేటప్పుడు మనసు ప్రశాంతంగా ఉండాలి. వంట చేసే సమయంలో మన భావనలు ఆహారంలో కలుస్తాయి. మనసు కోపంగా ఉంటే.. ఆ ఆహారం తినే వాళ్లపై దుష్ప్రభావం చూపుతుంది. ప్రేమగా, శాంతిగా వంట చేస్తే ఆ ఆహారం కుటుంబానికి ఆనందాన్ని ఇస్తుంది. వాస్తు ప్రకారం వోక్ లేదా పెనాన్ని తప్పుడు దిశలో ఉంచడం, మురికిగా వాడడం లేదా కోపంతో వాడటం సంసార జీవితం మీద ప్రభావం చూపుతుంది. ఇది భార్యాభర్తల మధ్య వాదనలు, ఉద్రిక్తత తీసుకురాగలదు. కానీ వాస్తు నియమాల ప్రకారం వాడితే అదే వోక్ ఆనందానికి మార్గం అవుతుంది. ఇలా చిన్న చిన్న వాస్తు మార్గదర్శకాలను పాటించండం వల్ల కుటుంబంలో శాంతిని తీసుకురాగలదు.

# కోట పట్టణంలో ఘనంగా మాజీ మంత్రి శ్రీనివాసులు రెడ్డి వర్ధంతి..,

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ ఎంపీపీ వినోద్ కుమార్ రెడ్డి..,





**కోట :ఫిబ్రవరి 23 (శ్రీ చక్ర):** ప్రజానాయకుడు,మాజీ మంత్రి దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 33వ వర్ధంతిని సోమవారం కోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.స్థానికంగా ఉన్న ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి అభిమానులు,వినోద్ కుమార్ రెడ్డి అనుచరులు,స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆదర్శనేతకు అంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభం నుంచి తుదిశ్వాస విడిచే వరకు ప్రజాసేవ కోసమే పరితపించారని కొనియాడారు.నల్లపరెడ్డి సోదరులు నలుగురూ నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సేవలో తరించారని గుర్తుచేశారు. శ్రీనివాసులు రెడ్డి ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీకి గైర్హాజరు కాకుండా 'అసెంబ్లీ టైగర్' గా పేరొందారని కీర్తించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా, మంత్రి హోదాలో ఉన్నప్పటికీ పుట్టిన ఊరును,గూడూరు డివిజన్ ప్రజలకు,ముఖ్యంగా కోట ప్రాంత ప్రజలను ఏనాడూ విస్మరించలేదని,ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉండేవారని ప్రశంసించారు.రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు, తీసుకొచ్చిన పథకాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ప్రజానాయకులు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిల అడుగుజాడల్లోనే ప్రజాసేవ చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని వినోద్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.వారి స్ఫూర్తితో నిత్యం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి పక్షాన నిలబడుతున్నానని ఆయన చెప్పారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోట సర్పంచ్ ఇండ్ల. వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్,ఎంపీటీసీ షేక్ మొబీన్ బాష,మాజీ ఎంపీటీసీలు షేక్.యస్దానిబాష, తిరుమలశెట్టి ప్రసాద్,వార్డు మెంబర్లు బండి.చిరంజీవి, బూదురు అఖిల్,ఆరిఫ్, తిమ్మనాయుడుపాళెం మాజీ సర్పంచ్ ఆనందకృష్ణ మూర్తి,భారీ సంఖ్యలో నల్లపరెడ్డి అనుచరులు, అభిమానులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 3 లక్షలతో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం





మాట నిలుపుకున్న మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి

వినోద్ కుమార్ రెడ్డి...,

దళితవాడలో సైడ్ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను ప్రారంభించిన నల్లపరెడ్డి.వినోద్ రెడ్డి,కోట ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్...,

ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు...,

**కోట :ఫిబ్రవరి 23 (శ్రీ చక్ర):** గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చొరవతో కోట దళితవాడలో మౌలిక వసతుల కల్పన ఊపందుకుంది.దళితవాడ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్నాయి.ఇందులో భాగంగా కోట పంచాయతీకి చెందిన రూ.3 లక్షల నిధులతో దళితవాడలోని యర్రమతి రమణయ్య ఇంటి నుంచి దమ్మాయి వినోద్ ఇంటి వరకు నూతనంగా నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు.ఇటీవల ఇదే దళితవాడలో 3 లక్షల పంచాయతీ నిధులతోనే 100 మీటర్ల మేర నూతన సైడ్ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను టీడీపీ సీనియర్ నాయకులు,కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే.ఆ పనుల ప్రారంభోత్సవ సమయంలో దళితవాడలోని మరో వీధికి చెందిన స్థానికులు తమ ప్రాంతంలోనూ డ్రైనేజీ సమస్య ఉందని,కాలువ నిర్మించి ఇవ్వాలని వినోద్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.స్థానికుల వినతిపై అప్పటికప్పుడే సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా నూతన సైడ్ డ్రైనేజీ నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆదేశాలతో సోమవారం ఉదయం డ్రైనేజీ పనులకు అంకురార్పణ జరిగింది. కోట ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్ ఈ పనుల వద్ద కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చొరవతో,వినోద్ కుమార్ రెడ్డి ఆదేశాలతో దళితవాడలో అభివృద్ధి పనులు వేగవంతం కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు, నాయకులు వినోద్ రెడ్డికి దళితవాడ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విలువలు లేని విద్య వ్యర్థం

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో విద్యావిలువలు సదస్సు






**తిరుపతి, ఫిబ్రవరి 23( శ్రీచక్ర):**విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన విలువల విద్యా సదస్సు శ్రీ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ సదస్సులో ప్రవచన వాచస్పతి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రధాన ప్రవచనం అందించారు. తిరుపతి జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి దాదాపు 1200 మంది విద్యార్థులు పాల్గొని ఈ ప్రవచనాన్ని ఆసక్తిగా వినడం విశేషం. చాగంటి కోటేశ్వరరావు సందేశం ప్రవచనంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూర్తిగా విద్యార్థులను ఉద్దేశించి పలు మార్గదర్శక సూచనలు చేశారు. మహాత్మా గాంధీ సాదాసీదా జీవన విధానం, నిజాయితీ, క్రమశిక్షణ, పరిశుభ్రతపై ఆయన చూపిన కట్టుబాటును వివరించారు. "వ్యక్తి మారితే సమాజం మారుతుంది" అనే గాంధీజీ ఆలోచనను ప్రతి విద్యార్థి తన జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యానికి తొలి మెట్టు అని పేర్కొంటూ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని ఉద్ఘాటిస్తూ ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం అవసరమని వివరించారు. జపాన్, స్వీడన్ దేశాల్లో చెత్త నిర్వహణ, రీసైక్లింగ్ పద్ధతులను ఉదాహరణగా చెబుతూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రకృతి మరియు పర్యావరణాన్ని రక్షించాలని విద్యార్థులకు సూచించారుసెల్‌ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించి, సమయాన్ని వృథా చేయకుండా పుస్తక పఠనం, క్రీడలు, యోగాభ్యాసం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. "నైతిక విలువలు లేని ఏ పనైనా విషంతో సమానం" అని స్పష్టం చేస్తూ, సత్యం, క్రమశిక్షణ, గౌరవం, సేవాభావం వంటి సద్గుణాలు ప్రతి విద్యార్థి జీవితానికి పునాది కావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందేశం కార్యక్రమాన్ని ఉద్దేశించి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీరు రేపటి భారత దేశ నిర్మాణ శిల్పులు అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే మంచి అలవాట్లు, సమయపాలన, క్రమశిక్షణ అలవరచుకుంటే భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదగవచ్చని సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని, కానీ దానికి బానిసలుగా మారకూడదని హెచ్చరించారు. విలువలతో కూడిన విద్యే సమాజానికి ఆదర్శ పౌరులను అందిస్తుందని తెలిపారు.ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ సందేశం కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ, పాఠ్యాంశాల బోధనతో పాటు విలువల విద్యను సమానంగా అందించడం అవసరమని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ విలువల విద్యా సదస్సు విద్యార్థుల్లో సానుకూల ఆలోచన, ఆరోగ్య చైతన్యం, పర్యావరణ బాధ్యత, నైతిక బలాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. పాల్గొన్న విద్యార్థులు ఈ సదస్సు ద్వారా తమ జీవితంలో అమలు చేయదగిన అనేక విలువలను తెలుసుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, ఏపిసి సమగ్ర శిక్ష గౌరీ శంకర్, పద్మావతి మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఉష పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు చక్కగా సమాధానాలు అందించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన "గురు అష్టకం" నృత్య రూపకం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు కూడా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఆయుర్వేదంలో బెస్ట్ మెడిసిన్ ఉందని తెలుసా..



ప్రస్తుతం చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకం ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ఒకసారి మలబద్ధకం బారిన పడితే అది ఎక్కువ కాలం తగ్గదు. మలబద్ధకం విషయంలో.. కొన్ని ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిని ఉపయోగించడం వలన మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలు చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకంతో బాధపడుతున్నారు. కడుపు శుభ్రం కాకపోతే రోజంతా నీరసం, సోమరితనం, చిరాకు ఉంటాయి. మలబద్ధకం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. దీనితో మలబద్ధకంతో బాధపడేవారు తరచుగా వైద్య చికిత్స తీసుకుంటున్నారు. మందు తీసుకున్న సమయంలో ఈ సమస్య కొంతవరకు తగ్గుతుంది. మందులు ఆపివేసినప్పుడు మళ్ళీ మొదలవుతుంది. అయితే ఈ మలబద్ధకం సమస్యకు బెస్ట్ సొల్యూషన్ ఆయుర్వేదం అని నిపుణులు చెబుతున్నారు. ఎవరైనా మలబద్ధకంతో బాధపడుతుంటే ఈ ఆయుర్వేద మందులు తీసుకోవచ్చు. మలబద్ధకం ఒక తీవ్రమైన సమస్య. అయితే ఎక్కువ మందికి ఈ సమస్య తప్పుడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా వస్తుంది. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం ఈ సమస్యకు మూల కారణం. మలబద్ధకంలో అనేక రకాలు ఉన్నాయి. సాధారణంగా మనకు దానిలో ఒక రకం మాత్రమే తెలుసు. టాయిలెట్ నుంచి వచ్చిన తర్వాత కూడా కడుపు శుభ్రంగా లేదు. ఒకటి కంటే ఎక్కువసార్లు ఫ్రెష్ అప్ అవ్వాల్సి ఉన్నా%ా% టాయిలెట్‌లో ఎక్కువ సమయం గడపడం కూడా మలబద్ధకానికి సంకేతం. ఇలాంటి ఆరోగ్య సమస్యకు చక్కటి పరిష్కారం ఆయుర్వేద మేడిసిన్స్. అవి మలబద్ధకం సమస్యకు చక్కటి ఉపశమనం కలిగిస్తాయి.

## ఆయుర్వేద వైద్యం

ఎలాంటి మలబద్ధకం నుంచి అయినా ఉపశమనం పొందడానికైనా ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిలో త్రిఫల, ఇసబ్‌గోల్, అలోవెరా జ్యూస్, అభయారిష్ట కూడా ఉన్నాయి. త్రిఫల చూర్ణంని ఉసిరి, కరక్కాయ, తానికాయల వంటి మూలికల మిశ్రమం. ఇసబ్‌గోల్ ఒక సహజ ఫైబర్ మూలం. ఇది జీర్ణ ప్రక్రియ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కలబంద రసంలో ఫైబర్, ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అభయారిష్ట దీర్ఘకాలిక మలబద్ధకం చికిత్సకు ఉపయోగిస్తారు.

## రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్..


దాబా స్టైల్‌లో కాజు పనీర్ కర్రీని ఇంట్లోనే చేసుకోండి.. రెసిపీ

ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి

స్త్రీ, పురుషులలో కుడి కన్ను అదిరితే శుభమా? అశుభమా.. తెలుసుకోండి

## ఈ మందు ఎలా తీసుకోవాలి

రాత్రి సమయంలో ఒక చెంచా త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇసాబ్‌గోల్‌ను రాత్రిపూట గోరువెచ్చని నీరు లేదా పాలతో కలిపి ఒకటి లేదా అర టీస్పూన్ కూడా తీసుకోవచ్చు. ఉదయం పరగడుపున కలబంద రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అభ్యరిష్టను డాక్టర్ సలహా మేరకు తీసుకోవాలి. దీనితో పాటు, క్యారెట్, బీట్‌రూట్, సొరకాయ, దానిమ్మ , ఆపిల్ మిశ్రమ రసం తాగడం వల్ల కూడా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు, అయితే ఉదయం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.



## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి జాగ్రత్త పడండి



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

### కళ్ల కింద వాపులు..

హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.


### ఛాతిపై బరువు పెట్టినట్లు..

రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

### ఎడమ వైపు నొప్పి ఉంటే..

చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే మీ లివర్ ప్రమాదంలో పడిందని అర్థం



మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో లివర్ కూడా ఒకటి. ఇది సుమారుగా 800కు పైగా జీవక్రియలను నిర్వహిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. మనకు శక్తి అందేలా చూస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. వ్యర్థాలను బయటకు పంపుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా ఫ్యాటీ లివర్ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే లివర్‌లో కొవ్వు చేరినా, ఇతర కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అయినా మన శరీరం మనకు పలు సూచనలను తెలియజేస్తుంది. ఆ లక్షణాలను బట్టి మన లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఇక లివర్ డ్యామేజ్ అయినప్పుడు మన శరీరం ఎలాంటి సంకేతాలను చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### పాదాల వాపులు..

లివర్ పనితీరు సరిగ్గా లేనప్పుడు శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా అవయవాల్లో నీరు చేరుతుంది. దీంతో శరీరం వాపులకు లోనవుతుంది. కాళ్లలో, పాదాల్లో వాపులు వస్తాయి. మడమల దగ్గర వాపులు కనిపిస్తాయి. వేలితో నొక్కితే చర్మం లోపలికి పోతుంది. ఈ లక్షణం గనక కనిపిస్తుందంటే లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే లివర్ డ్యామేజ్ అయిన వారికి పచ్చ కామెర్లు వస్తాయి. దీంతో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అయితే కామెర్లు వచ్చినంత మాత్రాన లివర్ డ్యామేజ్ అయిందని కాదు. కానీ కామెర్లు కనిపిస్తే మాత్రం అజాగ్రత్త చేయకూడదు. అది లివర్ డ్యామేజ్‌కు సూచన కూడా అయి ఉండవచ్చు. కనుక ఈ లక్షణం కనిపించినా కూడా అనుమానించాల్సిందే.

### చర్మం కాంతిలో మార్పు..

లివర్ డ్యామేజ్ అయినప్పుడు లేదా లివర్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు చర్మం మెరిసినట్లు కనిపిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను లివర్ బయటకు పంపలేదు. అందువల్ల చర్మం అలా కనిపిస్తుంది. ఈ లక్షణం కనిపిస్తున్నా కూడా జాగ్రత్త పడండి. అదేవిధంగా లివర్ డ్యామేజ్ అయితే కాళ్లలో రక్తనాళాలు సాలె పురుగుల మాదిరిగా బయటకు కనిపిస్తాయి. ఇక శరీరంలో ఏ భాగంలో అయినా సరే సులభంగా గాయాలు అవుతున్నా, తరచూ దురద వచ్చి దద్దుర్లు కనిపిస్తున్నా లివర్ డ్యామేజ్ అయిందని అర్థం చేసుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నవారిలో సైతం ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి.

### గోళ్ల రంగు..


లివర్‌లో ఏదైనా సమస్య ఉంటే గోళ్లు కూడా రంగు మారుతాయి. గోళ్ల మీద తెలుపు రంగు మచ్చలను గమనించవచ్చు. లేదా గోళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి. అలాగే నడుస్తున్నప్పుడు కాళ్లలో అసౌకర్యంగా ఉంటుంది. సరిగ్గా నడవలేకపోతుంటారు. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. లివర్‌కు సంబంధించిన అన్ని పరీక్షలను చేయించుకోవాలి. దీంతో లివర్ సరిగ్గా పనిచేస్తుంది లేనిదీ తేలిపోతుంది. ఫలితంగా ఏదైనా సమస్య ఉంటే వెంటనే చికిత్స తీసుకోవచ్చు. దీని వల్ల లివర్ పూర్తిగా దెబ్బతినకుండా ఉంటుంది. ప్రాణాంతకం కాకుండా ముందుగానే మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# సృజనాత్మకథలో సంస్కరణాతకత




వాస్తవికతను కలిగిన గద్య కల్పిత గాథను 'కథ' అంటారు. తెలుగులో కథలు వచ్చినంతగా కథా విమర్శ లేదని అందరూ అంగీకరిస్తారు. కథా నిర్మాణంలో వస్తువు, భాష, శైలి, శిల్పం, ఇతివృత్తం, పాత్రలు, సన్నివేశ చిత్రణ, సంభాషణలు, రచయిత గొంతు వంటి ఇత్యాది అంశాల్లో 'వాస్తవికత, కల్పితాంశం' అనేవి ప్రధానమైనవి. కథలో పాఠకునికి 'వాస్తవికత' అనేది మానవ జీవన సారూప్యతను కలిగిస్తే, 'కల్పితాంశం' అనేది మానవ భావోద్వేగ జ్ఞానాన్ని లోతుగా విస్తరించడానికి దోహదపడుతుంది. కథలో రచయిత కల్పిత స్థాయిని బట్టి కథలను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. వాస్తవికత లోపించిన ఊహాజనిత కథలు, తక్కువ కల్పితాంశం కలిగిన కథలు, కల్పితాంశం లోపించిన వాస్తవిక కథలు, వాస్తవికత, కల్పితాంశం సమపాళ్లలో కలిగి ఉన్న కథలు. కథ కూడా సృజనాత్మక ప్రక్రియేనని అందరూ ఒప్పుకుంటున్నా, నిజానికి కల్పితానికి, సృజనకు వ్యత్యాసం ఉన్నది. కథలో రచయిత ఊహకు సృజన అవసరమైనా, అది అక్కడే ఆగిపోతే దానిని 'కల్పితం' అంటారు. అలా కాకుండా ఊహను వాస్తవికంగా మార్చడానికి ప్రయత్నిస్తే దాన్ని 'సృజనాత్మకత' అంటారు. దీని ఆధారంగా కథలను వాస్తవిక, కల్పిత, సృజనాత్మక కథలుగా వర్గీకరించుకోవచ్చు. సృజనాత్మక కథల్లో సామాజిక ఆదర్శం ఉంటుంది. ఆదర్శం సామాజిక సంస్కరణను కోరుకుంటుంది. రచయిత ఊహలో కథాంశం స్వీయ లేదా సామాజిక సమస్య ప్రధానంగా, వాస్తవిక ప్రపంచంతో అనుసంధానమై పరిష్కారం కనుగొనడానికి దారిని అన్వేషిస్తున్నట్టుగా సృజనాత్మక శైలిలో ఉంటుంది. కల్పితాంశ కథలో కథకుడు తనతో పాటుగా పాఠకులను ఊహా ప్రపంచం వరకు మాత్రమే పరిమితం చేయగలడు. వారు మిథ్యా ప్రపంచ అవధులను దాటి వాస్తవిక ప్రపంచంలోకి అడుగుపెట్టలేరు. కాబట్టి, సృజనాత్మక కథల్లో 'సంస్కరణవాదం' ఉంటుంది. తెలుగులో మొదటగా వచ్చిన కథల్లో ఈ సంస్కరణవాదమే ప్రధానంగా కనిపిస్తుంది. తెలుగు కథలో కల్పితాంశం క్రమంగా సృజనాత్మకత వైపు పరిణామం చెందడంతోనే కల్పితవాదం నుంచి, వాస్తవిక, సంస్కరణవా దం పరిణామం చెందింది. కల్పిత కథలుగా విక్రమార్క కథలు, దశకుమార చరిత్ర, పంచతంత్ర కథలు, కాశీమజిలీ కథలతో పాటుగా జానపద కథలు భారతీయ సాహిత్యంలో అచిరకాలంగా ప్రజల మన్నన పొందిన కథలు. కవి త్వం లాగే కథ కూడా కాలంతో పాటు పరిణామం చెంది సంస్కరణవాదం సామాజికవాదంగా మారింది. దీని ఫలితంగా తెలుగులో వచ్చిన కథలు సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులను ప్రతిబింబించే విధంగా రాయబడినాయి. అభ్యుదయ కథలు, విప్లవ కథలు, దళిత కథలు, స్త్రీవాద కథలు, మైనారిటీ కథలు, బహుజనవాద కథలు, ప్రాంతీయ, అస్తిత్వ ఉద్యమాల నేపథ్యం ఉన్న కథల వంటి అనేక రకాల సంస్కరణ ప్రధానంగా కథా సాహిత్యం వచ్చింది. అయితే, కథా సాహిత్యంలో ఉన్నంతగా సంస్కరణవాదమనేది కవిత్వంలో కనిపించదు. కల్పనలో సంస్కరణవాదమనేది సామాజిక మార్పును ప్రోత్సహించడానికి ఒక సృజనాత్మక కళాసాధనం. గురజాడ అప్పారావు 'దిద్దుబాటు' కథలో వేశ్యాలోలుడైన భర్తను భార్య కాపాడుకోవడం, బండారు అచ్చమాంబ రాసిన 'ధన త్రయోదశి' కథలో దురాశకు లొంగకుండా ఉండటం కథాంశాలు. సురవరం ప్రతాపరెడ్డి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 'సంఘాల పంతులు' కథను రాశాడు. చెరబండరాజు రాసిన విప్లవ కథ 'చిరంజీవి'. పోలీసు వ్యవస్థను విమర్శిస్తూ, నక్సలిజానికి సానుభూతిగా ఈ కథను రాశాడని ఉమ్మడి ఏపీలోని శాసనసభలో హోంమంత్రి చదివి, ఈ కథను ప్రభుత్వం నిషేధించినట్టుగా ప్రకటించారు. నెల్లూరి కేశవస్వామి కథలు ఫ్యూడల్ సమాజానికి 'యుగాంతం' పలికిన కథను, మతంతో సంబంధం లేని 'కేవలం మనుషులం' వంటి కథలను రాశారు. పీవీ నరసింహారావు రాసిన 'గొల్ల రామవ్వ' కథ నిజాం వ్యతిరేక ఉద్యమ కాలం నాటి కథ. వెట్టిచాకిరి, శ్రమదోపిడీపై బోయ జంగయ్య రాసిన 'ఎచ్చరిక', గ్రామీణ దోపిడీ, అణచివేత ప్రధానంగా అల్లం రాజయ్య రాసిన 'ఎదురు తిరిగితే' వంటివి అభ్యుదయ కథలు. విప్లవ సాహిత్య అవగాహనలో బహుజన, దళిత జీవన తాత్వికతతో కథలు రాసిన వారు బీఎస్ రాములు. 'పాలు' కథలు తెలంగాణ సామాజిక పరిణామాన్ని వివరించే కథలు. తెలంగాణలో దళిత కవిత్వం వచ్చినంతగా కథలు రాలేదనే విమర్శ ఉన్నది. ఈ లోటును గుడిపల్లి నిరంజన్ సంపాదకీయంలో 'తెలంగాణ దళిత కథలు', ప్రతీ ఏటా వచ్చే 'కథా వార్షికలు' ఆ లోటును భర్తీ చేస్తున్నాయి. బోయ జంగయ్య 'పనిష్మెంట్' కథ, కాలువ మల్లయ్య 'వెలి' కథ, జూపాక సుభద్ర 'రామక్క మాన్యం', జాజుల గౌరీ 'మన్ను బువ్వ' వంటి కథలతో దళిత స్త్రీలను చైతన్యవంతులను చేస్తే, ఇల్లిందల సరస్వతీదేవి, పాకాల యశోద 'ఎచ్చమ్మ కథలు', ముదిగంటి సుజాతారెడ్డి 'విసుర్రాయి', షాజహానా'సిల్ సిలా', 'లద్దాఫ్ని' వంటి వారు తమ కథల ద్వారా మహిళలను చైతన్యపరిచారు. ఓల్గా రచించిన 'అయోని' కథ స్త్రీ సంస్కరణవాద ఇతివృత్తంతో కూడిన కథ. ఇందులో పదేండ్ల బాలిక తన స్త్రీత్వంపై వ్యధాపూరిత ఆగ్రహం వ్యక్తం చేసిన సాంఘిక సంస్కరణవాదం శక్తివంతంగా కనిపిస్తుంది. పొట్లపల్లి రామారావు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాంచనపల్లి చిన వెంకట రామారావు, ఆవుల పిచ్చయ్య లాంటి వారు కాల్పనికతకు దూరంగా, వాస్తవిక ఉద్యమ సంఘటనలను ప్రతిబింబిస్తూ కథలు రాశారు. గూడూరి సీతారాం సిరిసిల్ల కార్మికుల జీవితాలను, బహుజన జీవితాలను దేవులపల్లి కృష్ణమూర్తి 'కథల గూడు, తారుమారు' కథలలో, ఉప్పల నరసింహం 'సబ్బండ వర్గాల సారస్వతం' పేరుతో కథలను రాశారు. ఇవన్నీ సంస్కరణవాద కథలే. సంస్కరణవాద కథల్లో కల్పితాంశంతో రాసిన కథలు, సృజనాత్మకతతో రాసిన కథలున్నాయి. సృజనాత్మక కథల్లో ఊహాజనిత ప్రపంచం కనపడదు. వాస్తవిక జీవన సమస్యలు, సామాజిక సంవేదనలుంటాయి. సమాజంలోని కట్టుబాట్లను కాపాడే ఆదర్శం పట్ల నిరసన ఈ కథల్లో వ్యక్తం చేయబడి ఉంటాయి. అయితే సంస్కరణవాద కథల్లో హితబోధనం ప్రధానంగా ఉండి, కళాత్మకత శైలి లోపించడం వల్ల పాఠకులను ఆకట్టుకోలేని శైలి ఉంటుందనేది ప్రధాన విమర్శ. అయినప్పటికీ తెలుగు కథాకల్పనలో సామాజిక సంస్కరణవాదమే పైచేయి సాధించిందని నిరభ్యంతరంగా చెప్పవచ్చు.

# రాజనీతితో పాటు సుభాషితం




'దానేన పాణిర్నతు కంకణేన/స్నానేన శు
ద్ధిర్నతు చందనేన/
మానేన తృప్తిర్నతు భోజనేన/జ్ఞానేన
ముక్తిర్నతు మండనేన'
దానం చేయడంతోనే చేతులు శోభిల్లుతాయి
కానీ, కంకణాలు ధరించడం వలన కాదు.
స్నానం వలననే దేహశుద్ధి అవుతుంది కానీ,
చందన లేపం వల్ల కాదు.
ఇచ్చే గౌరవంతోనే తృప్తి కలుగుతుంది కానీ,
భోజనం పెట్టడం వల్ల కాదు.
జ్ఞానం వల్ల ముక్తి లభిస్తుంది కానీ
తిలకాదులు ధరించడం వల్ల కాదు.
ఇది 'చాణక్య నీతిశాస్త్రమ్'లోని అధ్యాయం
17లోనున్న 12వ శ్లోకం.

చాణక్యుడి (క్రీ.పూ.350–275) అసలు పేరు విష్ణుగుప్తుడు. మగధ సామ్రాజ్యంలో జన్మించినాడు. ఇతడు చాణక్యుడూ, కౌటిల్యుడూ అనే పేర్లతోనే సుప్రసిద్ధుడు. చాణక్యుడు భారతీయతత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా అగ్రగణ్యుడు. క్రీ.పూ.343–321ల మధ్య మగధరాజ్యాన్ని ఏలిన ఎనిమిది మంది రాజుల నందవంశ ప్రజాకంటక నిరంకుశ ప్రభుత్వాన్ని కూల్చేసి, యువకుడైన చంద్రగుప్త మౌర్యుడికి రాజగురువై శిక్షణ ఇచ్చి ఆతడిని మగధరాజ్య సింహాసనంపై రాజుగా అధిష్ఠింపజేసిన రాజకీయ మేధావి ఈ చాణక్యుడు. తన శిష్యుడు చంద్రగుప్తుడిని రాజుగా తీర్చిదిద్దడానికి ఆరు వేల శ్లోకాలు గల రాజకీయ 'అర్థశాస్త్రమ్'ను రచించి ఒక సామాన్యుడిని (చంద్రగుప్తుడిని) రాజుగా తయారుచేసిన దిట్ట (కింగ్ మేకర్)గా పేరుగాంచినవాడు ఈ చాణక్యుడు. తన రాజకీయ 'అర్థశాస్త్రమ్'లో ప్రపంచ ప్రఖ్యాతుడై మేధావులతో 'ప్లాటో', 'అరిస్టాటిల్', 'నికోలో మాకియ వెల్లి'లతోనూ పోల్చబడినాడు. అర్థశాస్త్రమే కాకుడా నీతిశాస్త్రమ్ కూడా రాసినట్టు చాలామందికి తెలియదు. నానా శాస్త్రాలను కూలంకషంగా అధ్యయనం చేసిన చాణక్యుడు– 'ప్రణమ్య శిరసా విష్ణుం త్రైలోక్యాధిపతిం ప్రభుం/ నానా శాస్త్రోద్ధృతం వక్ష్యే రాజనీతి సముచ్చయం' త్రిలోకాధిపతి, సర్వ వ్యాపకుడు, ప్రభువైన విష్ణువుకు ప్రణమిల్లుతూ నానాశాస్త్రాల నుంచి తీసుకున్న రాజనీతి, నీతి శ్లోకాలను సంకలనం చేసి చెప్తున్నాను– అంటూ 'చాణక్య నీతిశాస్త్రమ్'ను వెలువరించాడు. ఇది 'చాణక్య నీతి దర్పణం'గా కూడా పిలవబడుతోంది. ఈ గ్రంథంలో మొత్తం 17 అధ్యాయాలూ, 332 శ్లోకాలూ ఉన్నాయి. ఇందులో రాజనీతి శ్లోకాలు, సమాజహితం కోసం చెప్పిన శ్లోకాలూ ఉన్నాయి. వీటిలోని నీతులు చాలావరకూ సార్వకాలికాలైనా కొన్ని మాత్రం ఆ నాటి సమాజం వరకే పరిమితం. మానవుడు దీనిని యథాశాస్త్రంగా చదివితే ధర్మోపదేశ కార్యాకార్యాలు, మంచిచెడ్డలు అవగాహన చేసుకోగలడని వక్కాణించినాడు. దేనితో సర్వజ్ఞత్వం సిద్ధిస్తుందో అటువంటి నీతిని లోకహితం కోసం చెప్తున్నానన్నాడు.

### 'దుష్టాభార్యా, శఠం మిత్రం'

(అ. 1, శ్లో.5) అనే శ్లోకంలో మాటవినని భార్యా కుత్సితుడైన మిత్రుడు, ఎదురు మాట్లాడే సేవకుడు, విష సర్పం ఉన్న ఇంట్లో నివసించడం మృత్యువే అనడంలో సందేహం లేదంటాడు. ఏ ప్రాంతంలో ఆదరాభిమానాలు దొరక వో, ఏ వృత్తీ దొరకదో, బంధువులుండరో, విద్యాభ్యాసానికీ అవకాశం ఉండదో, ఆ ప్రాంతం నివాసయోగ్యం కాదనీ, వదిలిపెట్టాలని అంటాడు. (అ.1, శ్లో.8) ప్రతి పర్వతంలో మాణిక్యాలు దొరకవు. ప్రతి ఏనుగు కుంభస్థలంలో ముత్యాలూ ఉండవు. అన్ని చోట్లా సజ్జనులూ ఉండరని వివరిస్తాడు. (అ.2, శ్లో.9) అతి సౌందర్యవతి కావడం వల్ల సీత, అతి గర్వంతో రావణుడు, అతి దానంతో బలి చక్రవర్తి బంధితులైనారు. కనుక 'అతి సర్వత్ర వర్జయేత్' అంటూ, అతిని వదిలి పెట్టాలని చెప్తాడు. (అ.3, శ్లో.12) ధర్మం ధనంతో రక్షింపబడుతుంది, విద్య ధ్యానంతో రక్షింపబడుతుంది, మృదు స్వభావంతో రాజు రక్షింపబడుతాడు. ఇల్లు మంచి పనులతో రక్షింపబడుతుంది. అనే చెప్తాడు. (అ.5, శ్లో.9). దేశంలో చేయబడిన పాపాన్ని రాజు, రాజు చేసిన పాపాన్ని పురోహితుడు, భార్య చేసిన పాపాన్ని భర్త, శిష్యుడు చేసిన పాపాన్ని గురువు అనుభవిస్తారని వివరిస్తాడు. (అ.6, శ్లో.9) చెడు రాజ్యం ఉండటం కంటే రాజ్యం లేకపోవడం మేలు, చెడు స్నేహితుడు ఉండటం కంటే స్నేహితులు లేకపోవడం మేలు, చెడ్డ శిష్యులు ఉండటం కంటే శిష్యుడు లేకపోవడమే మేలు, చెడ్డ భార్య ఉండటం కంటే అసలు భార్య లేకపోవడమే మేలు అని చెప్పేస్తాడు. (అ.6, శ్లో.13) విప్రులు భోజనం చేసి, నెమళ్లు మేఘ గర్జన వినీ, సజ్జనులు ఇతరుల సంపదలను చూసి, పాపాత్ములు ఇతరుల కష్టాలు చూసి సంతోషిస్తుంటారు అంటూ ఇందులో లోకరీతిని విశదపరుస్తాడు. (అ.7,శ్లో.9) దేవుడు కొయ్యలోనో, రాతిలోనో, మట్టిలోనో ఉండడు. మన భావమునందే ఉంటాడు. దైవస్థితికి భావమే కారణం అని కటువైన నిజం చెప్తాడు. (అ.8, శ్లో.11) సంపార విష వృక్షానికి అమృతంతో సమానమైన రెండే ఫలాలు. ఒకటి సుభాషిత మాధుర్యాన్ని రుచి చూడటం, రెండు సజ్జన సాంగత్యం కలిగి ఉండటం అంటాడు. (అ.16, శ్లో.18) పంచ తంత్రానికి మూలమైన 'తంత్రాఖ్యాయిక (క్రీ.శ.300)లో చెప్పినట్టుగా రాజ గురువు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడూ, వాచస్పతి, శుక్రుడూ, పరాశరాది ఋషుల సరసన స్మరించబడిన చాణక్యుని నీతిశాస్త్రమ్‌లో రాజనీతిని గురించీ, సమాజ సంస్కరణ గురించి చెప్పే ప్రతి శ్లోకం, నీతిబోధక సుభాషిత యుతం ప్రతివారికీ పఠనీయం.

# సస్పెన్స్ మాస్టర్ సర్వస్వం




హిచ్‌కాక్ అంటే సినిమాకు నడకలు నేర్పిన దిగ్దర్శకుడు. సస్పెన్స్‌కు మారుపేరు. ఓ బ్రాండ్, ఓ ప్రపంచం. ఆయన తీసిన ఒక్కో సినిమా గురించి ఎంతైనా మాట్లాడుకోవచ్చు. ఎందరో దర్శకులకు ఆరాధ్యుడు. ఆయనను అనుసరించి ఎన్నో భాషల్లో, ఎన్నెన్నో సినిమాలు వచ్చాయి. సస్పెన్స్ సినిమాలకు హిచ్‌కాక్ గీటురాయి. మచ్చుకు 'సైకో', 'బర్డ్ ఆయన పేరు మీదే 'హిచ్‌కాక్ ప్రెజెంట్స్' అనే టీవీ షో సుదీర్ఘకాలం నడిచింది. అంతేకాకుండా 'హిచ్‌కాక్స్ మిస్టరీ మ్యాగజైన్' పేరిట ఓ పత్రిక కూడా వచ్చిం ది. చివరికి ఆయన జీవితం మీదే ఆంథోనీ హాప్కిన్స్ ప్రధాన పాత్రధారిగా 'హిచ్‌కాక్' అనే టైటిల్‌తోనే సినిమా వచ్చింది. అలాం టి దర్శక దిగ్గజం గురించి 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' అనే పుస్తకాన్ని తెచ్చిన పులగం చిన్నారాయణ, రవి పాడి చేసింది సాహసం అంటే చిన్నమాట అవుతుంది. నిజానికిది బయోగ్రఫీయో లేదా ఫిల్మోగ్రఫీ యో కాదు. హిచ్‌కాక్ సర్వస్వం ఇది. సిం గీతం శ్రీనివాసరావు వంటి దర్శకులు, వీఏకే రంగారావు వంటి పేరొందిన విమర్శకులు, రచయితలు, పాత్రికేయులు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి. అందరూ అభిమానంగా, అపురూపంగానే రాశారు. అంతమంది రచనలను పోగు చేసి, అందంగా గుదిగుచ్చి అం దించారు సంపాదక ద్వయం. సినిమాల చుట్టూ అల్లుకున్న విశేషాలకైతే లెక్కేలేదు. వీటిని సినీ పరిభాషలో ట్రివియా అంటారు. బాపురే అనిపించే స్థాయిలో ఉన్నదీ పుస్తకంలోని సేకరణ. దీన్ని హడావుడిగా చదివి పక్కనపడేయొచ్చు. తాపీగా పూర్తి చేయవచ్చు. లేదా రిఫరెన్స్ గ్రంథంలా వాడుకోవచ్చు. హిచ్‌కాక్ తొలినాళ్లలో తీసిన సైలెంట్ మూవీస్‌తో సహా దేన్నీ వదిలిపెట్టకుండా సర్వ సమగ్రంగా తేవడానికి జరిపిన ప్రయత్నాన్ని అభినందించకుండా ఉండలేం. సినీ పబ్లిసిటీ ఆర్టిస్టుగా సుప్రసిద్ధుడైన ఈశ్వర్ రూపొందించిన అందమైన ముఖచిత్రం తో వెలువడిన 500 పైచిలుకు పేజీల ఈ ఉద్గ్రంథం తెలుగు సినీ సాహిత్యానికి ఓ కొత్త ఒరవడి దిద్దిందని చెప్పవచ్చు. హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, ఆయ న తొలి సినిమా వందేండ్లు పూర్తిచేసు కున్న సమయంలో ఈ పుస్తకం రావడం విశేషం.

## ఎంహెచ్‌పీవీ వైరస్ కలకలం స్టాక్ మార్కెట్లు

# క్రాష్ రూ.12లక్షల కోట్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టపోయాయి. చైనాలో కొత్తగా వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపీవీ వైరస్‌పై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొన్నటి వరకు చైనాకే పరిమితమైన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. కర్నాటక, గుజరాత్ కేసులు రికార్డయ్యాయి. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు భారీగా నష్టపోయాయి. పెట్టుబడిదారులు దాదాపు రూ.12లక్షల కోట్లకుపైగా సంపదను కోల్పోయారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. సోమవారం ఉదయం 79,281.65 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మధ్యాహ్నం సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. ఇంట్రాడేలో 79,532.67 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 77,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,258.12 పాయింట్లు తగ్గి.. 77,964.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.70 పాయింట్లు తగ్గి.. 23,616.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, ట్రెంట్, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్ ఉన్నాయి. అయితే, అపోలో హాస్పిటల్స్, టాటా కన్స్యూమర్, టైటాన్ కంపెనీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ 4శాతం పతనమైంది. మెటల్, రియాల్టీ, ఎనర్జీ, పీఎస్‌యూ, పవర్, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి 3 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.4 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతం పడిపోయాయి.

## ఈ భారత సంతతి సీఈఓ వార్షిక వేతనం

## చూస్తే కళ్లు చెదురుతాయ్ సుందర్ పిచాయ్ కంటే ఎక్కువే



క్వాంటమ్ స్కేప్ ఫౌండర్ కం మాజీ సీఈఓ జగ్దీప్ సింగ్ ఓ రికార్డు నెలకొల్పారు. ఆయన వార్షిక వేతనం రూ.17,500 (2.06 బిలియన్ల డాలర్లు) కోట్లు. సగటున రోజువారీ ఆదాయం రూ.48 కోట్లు. ఇన్నోవేషన్‌కు మారుపేరుగా నిలిచిన జగ్దీప్‌సింగ్ కెరీర్ హెచ్‌పీ, సన్ మైక్రోసిస్టమ్స్‌తో ప్రారంభమైంది. 1992లో ఎయిర్‌సాఫ్ట్‌తోపాటు పలు స్టార్టప్ సంస్థలనూ స్థాపించారు. మేరీలాండ్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ డిగ్రీ అందుకున్న జగ్దీప్ సింగ్.. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి పీజీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ఎంబీఏ పూర్తి చేశారు. మంచి విద్యా పునాదులతో విజనరీ ఎంట్రపెన్యూర్‌గా నిలిచారు జగ్దీప్‌సింగ్. ఎలక్ట్రిక్ వాహనాల్లో వినియోగించే అడ్వాన్స్డ్ బ్యాటరీ టెక్నాలజీ కంపెనీ క్వాంటం స్కేప్ సంస్థను 2010లో స్థాపించారు. ఫాస్ట్ చార్జింగ్‌తోపాటు సుదీర్ఘకాలం మన్నికగా ఉండే సేఫర్ బ్యాటరీల తయారీపై క్వాంటస్కేప్ దృష్టి సారించింది. జగ్దీప్ సింగ్ సారథ్యంలో కంపెనీ శరవేగంగా వృద్ధి సాధించింది. ఆయన ప్యాకేజీ 2.3 బిలియన్ డాలర్లు. అయితే, గతేడాది ఫిబ్రవరిలో సంస్థ సీఈఓగా వైదొలిగిన జగ్దీప్ సింగ్.. ఆ స్థానాన్ని శివ శివరామ్‌కు అప్పగించారు. క్వాంటం స్కేప్ బోర్డు డైరెక్టర్‌గా ఉన్నారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ వార్షిక వేతనం రూ.1663కోట్లు. అలవెన్సులు, ఇతర ఆదాయం రూ.1854 కోట్లు. దీని ప్రకారం రోజువారీగా సుందర్ పిచాయ్ వేతనం రూ.5 కోట్లు ఉంటుంది.

## రేపటి నుంచి ఏడు సంస్థల ఐపీఓలు

# షురూ ఆరు సంస్థల లిస్టింగ్.. ఇవీ డిటెయిల్స్

పలు కంపెనీలు సొంత పెట్టుబడులతో కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. తమ కార్యకలాపాలను విస్తరించడానికి నిధుల సేకరణ కోసం ఇన్షియల్ పబ్లిక్ (ఐపీఓ) ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతుంటాయి. 2024లో ఐపీఓలకు వెళ్లిన కంపెనీలు దాదాపు 11.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సేకరించాయి. అదే ఊపులో ఇన్‌విట్ ప్లాన్‌తోపాటు ఏడు కంపెనీలు రూ.2,400 కోట్ల నిధుల సేకరణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

### 6న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓ

ఇంజినీరింగ్, మెడికల్, కెమికల్ ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ.., ఈ నెల ఆరో తేదీన ప్రారంభం కానున్నది. ఈ నెల మూడో తేదీన యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.123.04కోట్ల నిధులు సేకరించింది. ఈ సంస్థ ఐపీఓ ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది. ఈ షేర్ విలువ రూ. 133-140 గా ఖరారు చేశారు. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.200.05 కోట్ల విలువ గల 1.42 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. రూ.210 కోట్ల విలువ గల కొత్త షేర్లను జారీ చేసింది.

### 7-9 మధ్య క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ ఐపీఓ

భారతీయ రైల్వేల కవచ్ ప్రాజెక్టు కింద న్యూ జనరేషన్ ట్రైన్ కంట్రోల్, సిగ్నలింగ్ సిస్టమ్స్ అభివృద్ధి చేస్తుందీ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్. ఈ నెల 7-9 తేదీల మధ్య ఐపీఓకు వెళుతున్న క్వాడ్రాంట్ ఫ్యూచర్ టెక్ రూ.290 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మొత్తం కొత్త షేర్ల జారీ ద్వారానే నిధులు సేకరిస్తుంది. ఐపీఓ షేర్ బాండ్ ధర రూ.275-290గా ఖరారు చేశారు.

### 9న ముగియనున్న క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఐపీఓ

గవార్ కన్‌స్ట్రక్షన్ స్పాన్సర్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఈ నెల ఏడో తేదీన ఐపీఓకు వెళుతుంది. ఐపీఓ ద్వారా రూ.1,578 కోట్ల నిధులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ ప్రైస్ బాండ్ రూ.99-100గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా రూ.1,077 కోట్ల విలువైన వాటాలు జారీ చేస్తుంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.501 కోట్ల నిధులు సేకరించాలని నిర్ణయించింది. ఈ సంస్థ ఐపీఓ జనవరి తొమ్మిదో తేదీతో ముగుస్తుంది.

### ఆరో తేదీ నుంచి ఇండోబెల్ ఇన్‌సులేషన్ ఐపీఓ

ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ఐపీఓకు వెళుతున్న తొలి సంస్థ ఇండోబెల్ ఇన్సులేషన్. ఈ నెల ఆరో తేదీన ఐపీఓ ప్రారంభం అవుతుంది. రూ.10.14 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా ఐపీఓకు వెళుతున్నదీ సంస్థ. ఈ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.46గా నిర్ణయించారు. ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది.

### ఏడో నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపీఓ

ఈ నెల ఏడో తేదీ నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఐపీఓకు వెళుతుంది. ఈ సంస్థ ఐపీఓ షేర్ ధర రూ.128-135గా ప్రకటించారు. తాజా షేర్ల జారీ ద్వారా రూ.85.21 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ బిడ్డింగ్ ముగుస్తుంది.

### 7న డెల్టా ఆటో కార్ప్ ఐపీఓ

ఎలక్ట్రిక్ టూ వీలర్స్, త్రీ వీలర్స్ తయారీ సంస్థ డెల్టా ఆటో కార్పొరేషన్ ఐపీఓ ఈ నెల ఏడో తేదీన ప్రారంభం అవుతుంది. ఈ ఐపీఓ ద్వారా రూ.54.6 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఐపీఓ షేర్ విలువ రూ. 123-130గా నిర్ణయించారు. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ ముగుస్తుంది. తాజా 50.54 కోట్ల విలువ గల 38.88 లక్షల షేర్లను జారీ చేస్తారు. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.4.06 కోట్ల విలువ గల 3.12 లక్షల షేర్లు విక్రయిస్తారు.

### 7-9 మధ్య అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ ఐపీఓ

వచ్చేవారం ప్రారంభమయ్యే ఐపీఓల్లో అతి చిన్నదీ అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్. సిల్వర్ ఆర్నమెంట్స్, నిట్టెడ్ ఫ్యాబ్రిక్ హెూల్ సేలర్ అవాక్స్. ఐపీఓ ద్వారా రూ.1.92 కోట్ల నిధులు సేకరించాలని అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ విలువ రూ.70గా నిర్ణయించారు. ఈ నెల ఏడో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ ఐపీఓ కొనసాగుతుంది.





### వచ్చే వారం ముగిసే ఐపీఓలివే..

జనవరి ఆరో తేదీన పరమేశ్వర్ మెటల్, డావిన్ సన్స్ రిటైల్ ఐపీఓలు ముగుస్తాయి. పరమేశ్వర్ మెటల్ 41.96 రెట్లు, డావిన్ సన్స్ రిటైల్ 11.95 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓ కూడా ఈ నెల ఏడో తేదీ ముగుస్తుంది. తొలి రోజు ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓలో సంస్థ షేర్ 18.46 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది.

### వచ్చే వారం లిస్టింగ్స్ ఇవే..

ఈ నెల ఏడో తేదీన ఇండో ఫామ్ ఎక్విప్‌మెంట్ సంస్థ దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టవుతుంది. ఈ సంస్థ ఐపీఓలో ఆశించిన దాని కంటే 229.68 రెట్లు సబ్‌స్క్రిప్షన్లు దాఖలయ్యాయి. ట్రాక్టర్లు, పిక్ అండ్ క్యారీ క్రేన్ల తయారీ సంస్థ గ్రే మార్కెట్‌లో 45 శాతం ప్రీమియం ఆకర్షించిందని పరిశీలకులు చెబుతున్నారు. ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో ఐపీఓలకు వెళ్లిన ఐదు సంస్థలు వచ్చే వారం స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతాయి. ఈ నెల ఏడో తేదీన టెక్నికెమ్ ఆర్గానిక్, ఎనిమిదో తేదీన లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైస్, తొమ్మిదో తేదీన పరమేశ్వర్ మెటల్ అండ్ డావిన్ సన్స్ రిటైల్, పదో తేదీన ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ లిస్టవుతాయి.

# మిగులు.. ఎలా చేస్తే లాభం?




శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న డైలామా కొట్టుమిట్టాడుతుంటారు. మరి నిపుణులు ఏమంటున్నారు?

### ఇదీ సంగతి..

పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్కులనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు. దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హెూం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్యలో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.

### నెలనెలా మిగుళ్లతో..

నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చున్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి.


### చివరగా..

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.

# సీనియర్లకు ఇవి సరి

## పెట్టుబడులకు అనువైన మార్గాలేంటో చూద్దామా?

## సాధారణ సిటిజన్స్‌తో పోల్చితే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకున్న అత్యుత్తమ మార్గాలను ఒక్కసారి పరిశీలిస్తే వాటిలో..



### 1. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం

ఇదో కేంద్ర ప్రభుత్వ పథకం. పూర్తిగా రిస్క్ లేని రుణ సాధనం. 60 ఏండ్లు, ఆపై వయసువారి కోసమే తెచ్చారు. ప్రస్తుత వడ్డీరేటు 8.20 శాతం. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ఠం రూ.30 లక్షలు. గరిష్ఠ కాలవ్యవధి 5 ఏండ్లు.

### 2. పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీం

తపాలా శాఖ అందించే ఈ స్కీంలో వార్షిక వడ్డీరేటు 7.40 శాతంగా ఉన్నది. కనీస పెట్టుబడి రూ.1,500. గరిష్ఠ పెట్టుబడి రూ.4.5 లక్షలు. జాయింట్ అకౌంట్‌లో రూ.9 లక్షలదాకా పెట్టుబడులు పెట్టవచ్చు. కాలపరిమితి 5 ఏండ్లు. మరో 5 ఏండ్లు పొడిగించుకోవచ్చు.

### 3. సీనియర్ సిటిజన్ ఎఫ్‌డీ స్కీం

60 ఏండ్లు, ఆపై వయసున్నవారికి రెగ్యులర్ ఇన్‌కమ్‌ను అందించడానికి బ్యాంకుల్లో వచ్చినదే ఈ స్కీం. కాలపరిమితి 7 రోజుల నుంచి 10 ఏండ్లు. వార్షిక వడ్డీరేట్లు 9.75 శాతం వరకున్నాయి. అత్యవసర పరిస్థితిలో ఎఫ్‌డీని వెనక్కి తీసుకోవచ్చు. అయితే జరిమానా ఉంటుంది.

### 4. ఫిక్స్‌డ్ డిపాజిట్లు

బ్యాంకుల్లో సాధారణ పౌరులతో పోల్చితే సీనియర్ సిటిజన్లకు ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు ఎక్కువగా లభిస్తాయి. ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఎఫ్‌డీలలో పెట్టుబడులకు పన్ను మినహాయింపున్నది. ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదా చేసుకోవచ్చు.

### 5. సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్

సిస్టమ్యాటిక్ డిపాజిట్ ప్లాన్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఫీచర్లుంటాయి. ఒకేసారి పెద్ద మొత్తాల్లో డిపాజిట్లకు బదులు చిన్నచిన్న మొత్తాల్లోనూ డిపాజిట్లకు ఇందులో వీలుంటుంది. రూ.5వేలతో ఈ మంత్లీ డిపాజిట్లను ప్రారంభించవచ్చు. ఇక ఇందులో రెండు వేరియంట్లుంటాయి. ఒకటి సింగిల్ మెచ్యూరిటీ స్కీం, మరొకటి మంత్లీ మెచ్యూరిటీ పథకం. వీటిపై వార్షిక వడ్డీరేట్లు 8.50 శాతందాకా ఉన్నాయి. మదుపరులు ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో పెట్టుబడులు పెట్టవచ్చు.

### 6. మ్యూచువల్ ఫండ్స్

మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. పెట్టుబడులు పెట్టే ముందే సంబంధిత డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం మంచిది.

### 7. నేషనల్ పెన్షన్ సిస్టమ్

నేషనల్ పెన్షన్ సిస్టమ్ అనేది కేంద్ర ప్రభుత్వం అందించే రిటైర్మెంట్ సేవింగ్స్ స్కీం.

### 8. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్

పీపీఎఫ్‌లో పెట్టుబడి ఇన్వెస్టర్లకు ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను ఆదాకు అవకాశాన్నిస్తుంది. పీపీఎఫ్ ఖాతా పరిమితి 15 ఏండ్లు ఉంటుంది.

### 9. ట్యాక్స్ ఫ్రీ బాండ్లు

ప్రభుత్వ రంగ కార్యక్రమాలు, ప్రభుత్వ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు ఈ బాండ్లను ప్రభుత్వం తరఫున జారీ చేస్తాయి. కాబట్టి ఇదో భద్రత కలిగిన పెట్టుబడి సాధనం.

### 10. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం

ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీం అనేది ఓ ట్యాక్స్-సేవింగ్ మ్యూచువల్ ఫండ్ స్కీం. స్టాక్ మార్కెట్లు తదితర సాధనాల్లో పెట్టుబడులను పెట్టడం జరుగుతుంది. తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడులను అందుకోవచ్చు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను ఆదా చేసుకోవచ్చు.

# క్రయవిక్రయాల మధ్య ఊగిసలాట!





దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. గత వారం ట్రేడింగ్ ఇందుకు నిదర్శనం. ఆఖర్లో చోటుచేసుకున్న నష్టాలు.. ముందటి లాభాలను మింగేయకపోతే సూచీలు మరింత పై స్థాయిల్లోనే ఉండేవి. ఇక అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 524.04 పాయింట్లు లేదా 0.66 శాతం పెరిగి 79,223.11 వద్ద ఆగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 191.35 పాయింట్లు లేదా 0.80 శాతం పుంజుకుని 24,004.75 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఎత్తుపల్లాలకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. అయితే బ్యాంకింగ్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో ర్యాలీకి వీలుందనీ అభిప్రాయపడుతున్నారు. కానీ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం.. మార్కెట్ జోష్‌ను బాగా దెబ్బతీస్తున్నది. భారీగా పడిపోతున్న రూపీ ఎక్స్ఛేంజ్ రేట్లు.. ఇప్పటికే ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీని పరిమితం చేశాయి మరి. ఫలితంగా మరింత రూపాయి క్షీణత.. స్టాక్ మార్కెట్లను ఇంకా ప్రభావితం చేయవచ్చు. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,400 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## గతవారం ట్రేడింగ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు భారీ నష్టం టాప్ -10లో నాలుగు సంస్థల

## ఎం-క్యాప్ రూ.19,605 కోట్లు వృద్ధి




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 లిస్టెడ్ కంపెనీల్లోని టాప్ 10 కంపెనీల్లో నాలుగు కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.96,605.66 కోట్లు కోల్పోయాయి. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) భారీగా నష్టపోయాయి. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) లాభ పడ్డాయి. టాప్-10 సంస్థల్లో మిగతా ఆరు సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.82,861.16 కోట్లకు పెంచుకున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 37,025.46 కోట్లు పతనమై రూ.13,37,919.84 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.29,324.55 కోట్ల నష్టంతో రూ. 8,93,378.50 కోట్ల వద్ద స్థిర పడింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.24,856.26 కోట్లు కోల్పోయి రూ.14,83,144.53 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 5,399.39 కోట్ల పతనంతో రూ.7,08,168.60 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.41,138.41 కోట్ల వృద్ధితో రూ.16,93,373.48 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.15,331.08 కోట్లు పెరిగి రూ.5,65,194.18 కోట్లకు చేరుకుంది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 13,282.49 కోట్లు పెరిగి రూ.5,74,689.29 కోట్ల వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.9,031.19 కోట్లు వృద్ధి చెంది 8,04,834.34 కోట్ల వద్ద ముగిసింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,878.63 కోట్లు పెరిగి రూ.6,03,064.44 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయి టెల్ ఎం-క్యాప్ రూ.199.36 పెరిగి రూ.9,10,934.58 కోట్లకు సరిపెట్టుకుంది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్ టెన్ సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ నిలిచాయి.



# ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్..

**ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది.**




‘యూరి: ది సర్జికల్ స్ట్రైక్’ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత డైరెక్టర్ ఆదిత్య ధర్ నుంచి ఆరేళ్ల గ్యాప్ వచ్చింది. ఇంత గ్యాప్ తీసుకుని ఆయన ఏం చేస్తున్నాడా అని ఆడియన్స్ ఎదురుచూస్తుండగా, ఇప్పుడు “ధురంధర్” అంటూ ఒక పవర్ ప్యాక్డ్, రా యాక్షన్ ట్రైలర్‌తో షాక్ ఇచ్చాడు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు ఈ ట్రైలర్ సినిమాలోని మెయిన్ క్యారెక్టర్లను పరిచయం చేసే తీరు చాలా భయంకరంగా ఉంది. ముఖ్యంగా అర్జున్ రాంపాల్ పోషించిన ‘మేజర్ ఇక్బాల్’ ఏజెంట్ గా పాత్రను పరిచయం చేసిన విధానం గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఒక వ్యక్తి శరీరం నుంచి కొక్కేలతో మాంసాన్ని వేలాడదీస్తున్నట్లు చూపించిన షాట్స్ చాలా డిస్టర్బింగ్‌గా, రాగా ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో హీరోగా, ఒక కొత్త రకమైన లాంగ్ హెయిర్, గడ్డంతో రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్ మొత్తం ఇండియా పాకిస్తాన్ సెటప్‌లో, టెర్రరిజం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఈ కథ 2000ల తొలినాళ్లలో హిజ్బుల్ ముజాహిదీన్‌లో అండర్‌కవర్‌లో చొరబడిన మేజర్ మోహిత్ శర్మ (ఇఫ్తికార్) నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కినట్లు ప్రచారం జరుగుతోంది. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ ఈ సినిమాలో స్టార్ కాస్టింగ్ గట్టిగానే ఉంది. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ పాత్ర స్ఫూర్తితో ఆర్. మాధవన్ ‘అజయ్ సన్యల్’గా కనిపిస్తుండగా, సంజయ్ దత్ ‘ఎస్పీ చౌదరి అస్లాం’గా, అక్షయ్ ఖన్నా ‘రెహ్మాన్ డకైత్’గా పవర్ ఫుల్ రోల్స్‌లో కనిపించారు. ట్రైలర్ మొత్తం యాక్షన్ మోడ్‌లోనే సాగింది. అయితే, ఇది రొటీన్ బాలీవుడ్ దేశభక్తి టెంప్లేట్‌ను ఫాలో అవుతుందా అనే అనుమానం కూడా కలుగుతోంది. కానీ, డైరెక్టర్ ఆదిత్య ధర్ ‘యూరి’తో ప్రూవ్ చేసుకున్నాడు కాబట్టి, యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. అయితే, ట్రైలర్‌లో చూపించిన హింస డోస్ కాస్త ఎక్కువగానే ఉంది. ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.


# పవన్‌కల్యాణ్ ‘ఉస్తాద్..’ కోసం రంగంలోకి దిగేనా?

జనసేనాని, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఫుల్ జోష్‌తో ఉన్నారు. అదే జోష్‌తో వరుసగా పెండింగ్‌లో ఉన్న సినిమాలని చక చక పూర్తి చేస్తూ మునుపెన్నడూ లేనంతగా అభిమానుల్లో జోష్ నింపుతూ సరికొత్త ఉత్సాహాన్ని అందిస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో పక్క సినిమాలు వరుసగా పూర్తి చేస్తున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న హరి హర వీరమల్లు షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందిరిని ఆశ్చర్య పరిచారు. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు మూవీ ప్రమోషన్స్‌కు ఆమడ దూరం ఉండే పవన్ కల్యాణ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ప్రమోషన్స్‌లో పాల్గొనడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్‌ని తన భూజలకెత్తుకుని ఎంత వరకు ప్రమోట్ చేయాలో అంతవరకు చేసి పవన్ ఇలా కూడా చేస్తాడా? అని అంతా అవాక్కయ్యేలా చేశారు. ఫలితం ఎలా ఉన్నా ప్రాజెక్ట్ డిలే అయింది కాబట్టి నిర్మాత ఏ.ఎం.రత్నం నష్టపోకూడదని తన వంతు ఏ మేరకు సహాయ సహకారాలు అందించాలో అంత వరకు చేసి సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లారు. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇదే పంథాను ఓజీ కి కూడా అనుసరించి మరోసారి అందరిని ఆశ్చర్యపరిచారు పవన్. సుజీత్ డైరెక్షన్‌లో పవన్‌తో నిర్మాత డీవీవీ దానయ్య నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 25న భారీ స్థాయిలో విడుదలై పవన్ కల్యాణ్ సినిమాల్లోనే సరికొత్త రికార్డులు నెలకొల్పింది. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ. 300 కోట్ల మేర వసూళ్లని రాబట్టి పవన్ స్టామినాని నిరూపించింది. దీని తరువాత పవన్ నుంచి వస్తున్న మూవీ ఉస్తాద్ భగత్‌సింగ్. హరీష్ శంకర్ డైరెక్టర్. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల తరహాలో ఆలస్యం అవుతూ వచ్చిన ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు పూర్తయింది. పవన్‌కు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయింది. బ్యాలెన్స్ వర్క్ పూర్తి కావాల్సి వుంది. గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తరువాత హరీష్ శంకర్, పవన్‌ల కలయికలో రానున్న సినిమా కాబట్టి ఉస్తాద్ భగత్‌సింగ్ పై భారీ అంచనాలున్నాయి. డిసెంబర్ నుంచి ప్రమోషన్స్ మొదలు పెట్టాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. ఫస్ట్ సింగిల్‌ని డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నామని రీసెంట్‌గా జరిగిన 12ఏ రైల్వేకాలనీ మూవీ ఈవెంట్‌లో వెల్లడించారు. ‘హిట్ 3’ దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే హరి హర వీరమల్లు, ఓజీ చిత్రాల ప్రమోషన్స్‌లో పాల్గొని ఫ్యాన్స్‌లో జోష్ పెంచిన పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీ ప్రమోషన్స్‌లోనూ పాల్గొంటారా? అంత టైమ్ కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫ్యాన్స్ కూడా పవన్ ఉస్తాద్ ప్రమోషన్స్‌ని కూడా ముందుండి నడిపిస్తారా? లేక టీమ్‌కే వదిలేస్తారా? అని చర్చించుకుంటున్నారు. పవన్ వస్తే వచ్చే మైలేజీ వేరుగ ఉంటుందని, తను ప్రమోషన్స్‌లో పాల్గొనాలని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. అంతా ఆశపడుతున్నట్టే ఉస్తాద్.. కోసం పవన్ రంగంలోకి దిగుతాడా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

**ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ‘హరి హర వీరమల్లు’ షూటింగ్‌ని పూర్తి చేయడమే కాకుండా దాని కోసం రంగంలోకి దిగి అందిరిని ఆశ్చర్య పరిచారు.**

# ‘హిట్ 3’ దొంగ సొంత టీమ్‌లో లేడు.. ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్!

**‘హిట్ 3’ సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా ‘ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ’తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది.**



‘ఐబొమ్మ’ రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని ‘హిట్ 3’ సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. ‘హిట్ 3’ సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా ‘ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ’తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి. తమ సొంత టీమ్‌లోనే ఎవరో దొంగ ఉన్నాడని, ఉద్యోగుల్లో ఎవరో ఒకరు ఈ ఫైల్‌ను లీక్ చేసి ఉంటారని ఆ ప్రొడక్షన్ హౌస్ భావించింది. దీనివల్ల కంపెనీలో ఒకరిపై ఒకరికి నమ్మకం పోతుంది, అనవసరమైన అనుమానాలు మొదలవుతాయి. ‘హిట్ 3’ టీమ్ కూడా కొద్దికాలం పాటు తమ వాళ్లనే అనుమానించింది. కానీ, ఐబొమ్మ రవి అరెస్ట్ తర్వాత పోలీసులు చేసిన విచారణలో అసలు నిజం బయటపడింది. ‘హిట్ 3’ లీక్ వెనుక “లోపలి మనిషి” లేడు. ఐబొమ్మ రవే నేరుగా ఆ సినిమా సర్వర్లను హ్యాక్ చేసి, ఫైల్‌ను దొంగిలించినట్లు పోలీసులు నిన్న నిర్ధారించారు. ఇది మామూలు పైరసీ కాదు, ఇది ఒక పక్కా ‘హై లెవెల్ హ్యాకింగ్’ అని అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. ఇది ఇండస్ట్రీకి చాలా పెద్ద వార్నింగ్ బెల్. రవి కేవలం ఓటీటీలో వచ్చిన తర్వాత కంటెంట్‌ను కాపీ చేయట్లేదని ఈ సంఘటనతో తేలిపోయింది. ఏకంగా సినిమా రిలీజ్‌కు ముందే, ఫైనల్ ప్రింట్‌ను దాచుకునే మెయిన్ సర్వర్లనే హ్యాక్ చేసి, ఫైల్‌ను ఎత్తుకెళ్లాడు. అందుకే అతనికి కొన్ని గంటల ముందే ‘ఒరిజినల్ క్వాలిటీ’ దొరికింది. ఈ టెక్నాలజీతోనే అతను కోట్లు సంపాదించి ఉంటాడని అర్థమవుతోంది. ‘హిట్ 3’ ఉదంతం ఒకటి చాలు, ఐబొమ్మ రవి నెట్‌వర్క్ ఎంత బలంగా ఉందో చెప్పడానికి. ఇన్నాళ్లూ తమ ఉద్యోగులనే అనుమానిస్తున్న ప్రొడక్షన్ హౌస్‌లకు ఇప్పుడు అసలు దొంగ ఎవరో తెలిసింది. ఈ హ్యాకింగ్ స్కెచ్ బయటపడటంతో, ఇకనైనా ఇండస్ట్రీ తమ డిజిటల్ సెక్యూరిటీని పటిష్టంగా మార్చికోవాల్సిన అవసరం ఉందని పోలీసులు చెబుతున్నారు.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా



‘చిరుత’ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. తిరిగి రాని లోకాలకు వెళ్లిన సూపర్ స్టార్ గురువు నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది. 37 ఏళ్ల వయసులోనూ టీనేజర్ మాదిరిగా కనిపిస్తున్న నేహా శర్మ చాలా మందికి ఇప్పటికీ అభిమాన నటి అనడంలో సందేహం లేదు. నాజూకు అందంతో పాటు, ఫోటో జెనిక్ ఫేస్ కావడంతో నేహా శర్మను చాలా మంది ఇప్పటికీ అభిమానిస్తూనే ఉంటారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని చాలా మంది అంటూ ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమె షేర్ చేసే ఫోటోలు, వీడియోలను చూస్తే ఆ విషయం నిజం అనిపిస్తుంది. తాజాగా మరో ఫోటో షూట్ తో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు. బాబోయ్ ఏంటి ఈ అందం అంటూ చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేసేలా ఉంది. ట్రైలర్: ‘యూరి’ డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్.. క్లీ వేజ్ షో తో మతిపోగొడుతోంది... ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 20 మిలియన్‌ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న నేహా శర్మ ఎప్పటిలాగే మరో అందమైన ఫోటో షూట్ ను షేర్ చేసింది. ఈసారి అందమైన ప్రకృతిలో నేహా కనిపించింది. సహజంగానే నేహా శర్మ చాలా అందంగా ఉంటుంది. అలాంటి నేహా శర్మ అందమైన ప్రకృతిలో ఉంటే అంతకు మించిన అందం అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ అందాలను చూపించడంతో పాటు, అందమైన ఫేస్ తో, డిఫరెంట్ ఔట్ ఫిట్ లో నేహా శర్మ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు. నేహా శర్మ షేర్ చేసిన కొన్ని గంటల్లోనే ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా దాదాపుగా రెండు లక్షల మంది ఫోటోలను లైక్ చేయడంతో పాటు, కామెంట్ చేసి షేర్ చేశారు. దాంతో ఈ అమ్మడి క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. రైల్వే కాలనీకి కు హిట్ సెంటిమెంట్స్ బాడ్ న్యూస్ సినిమాతో అందాల నేహా ఇక ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... గత సంవత్సరం బాడ్ న్యూజ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రాధాన్యత ఉన్న గెస్ట్ రోల్ లో కనిపించింది. సినిమా ఆఫర్లు ఎక్కువగా వస్తున్నప్పటికీ ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. బాలీవుడ్‌లో ఎక్కువగా ఈమె సినిమాలు చేస్తుంది. మంచి పాత్రలతో అప్రోచ్ అయితే తప్పకుడా సౌత్ సినిమాలు చేస్తాను అని ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో నేహా శర్మ చెప్పుకొచ్చింది. తప్పకుండా ఈ అమ్మడు మరోసారి టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేయాలని ఈ ఫోటోలు చూసిన వారు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. నేహా శర్మ అందం ఏమాత్రం తగ్గకపోగా మరింత అందంగా ఇప్పుడు కనిపిస్తుంది. కనుక హీరోయిన్‌గా మరో పదేళ్ల పాటు నేహా శర్మ కు ఆఫర్లు వచ్చే స్కోప్ ఉంది. మరి ఫిల్మ్ మేకర్స్ పట్టించుకుంటారా అనేది చూడాలి.



Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com